## కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరగరాదు





# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


## "యంగ్ జీనియస్" అవార్డులలో కాటాపూర్ విద్యార్థిని దిడ్డి అనమిక





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 50 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 09 రూ - 03/- బుధవారం 19 ఫిబ్రవరి 2025




- ఎక్కడోండి చేసే నేరాలే సవాల్‌గా మారాయి
- సైబర్ నేరాలను అరికట్టేందుకు 7 కొత్త పోలీసు స్టేషన్లు
- సొమ్ము రికవరీలో సైబరాబాద్ పోలీసుల ముందంజ
- ప్రత్యేకమైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు
- 'షీల్డ్ 2025'లో కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

# సైబర్ నేరాల నియంత్రణకు అధిక ప్రాధాన్యం

**హైదరాబాద్,ఫిబ్రవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** నేరాల శైలీ మారుతోంది, దానికి అనుగుణంగా ప్రజలు, ప్రభుత్వం మారాల్సి ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు తెలంగాణలో ప్రత్యేకంగా సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి అన్నారు. సైబర్ నేరాల పరిష్కారం కోసం హెచ్ఐసిసిలో ఏర్పాటు చేసిన 'షీల్డ్ 2025'లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'సైబర్ నేరాల్లో కోల్పోయిన సొమ్ముని తిరిగి తీసుకురావడంలో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారని అన్నారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు గత ఏడాది 7 కొత్త పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేశాం. ఒకప్పుడు ఇంట్లో ఉండే సొమ్మును దొంగలు దోచుకొనేవారు.. కానీ ఇప్పుడు ఏక్కడి నుంచి దోపిడి చేస్తున్నారో తెలుసు కోవడం కష్టంగా మారిపోయిందన్నారు. సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో ప్రత్యేకమైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశాం. సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారు. అయితే నేరం ఎక్కడి నుంచి ఎవరు చేశారో కనుక్కోవడం పెద్ద సవాలుగా మారింది. నేరాల శైలి మారుతోంది. వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రజలు, ప్రభుత్వం మారాలని

వివరాలు 2లో

## కేంద్ర ఎన్నికల ప్రధానాధికారిగా జ్ఞానేశ్ కుమార్

- అర్ధరాత్రి దాటిన తరవాత రాష్ట్రపతి ఉత్తర్వులు



**న్యూఢిల్లీ, 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ సిఇసిగా జ్ఞానేష్ కుమార్ నియమితుల య్యారు. ఈ మేరకు సోమవారం రాత్రి పొద్దుపోయిన తరువాత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆయనతోపాటు ఎన్నికల కమిషనర్‌గా వివేక్‌జోషిని నియమిం చారు. అంతకుముందు నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకానికి సంబంధించి ప్రధాని మోడీ అధ్యక్షతన సమావేశం జరిగింది. కేంద్ర హోంమంత్రి

వివరాలు 2లో



## ఢిల్లీ సిఎం ఎంపికపై నేడు బిజెపి భేటీ

- పర్వేశ్ వర్మ వైపూ బిజెపి నేతల మొగ్గు
- రేపటి ప్రమాణ స్వీకారానికి భారీగా ఏర్పాట్లు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 20 ఢిల్లీలో బిజెపి ప్రభుత్వం కొలువుదీరనుందని సమాచారం. సిఎం అభ్యర్థి ఎంపిక సోమవారమే జరగాల్సి ఉన్నా..దానిని 19కి వాయిదా వేశారు. బుధవారం జరిగే భేటీలో సిఎం ఎంపిక జరగవచ్చు. 27 ఏళ్ల కలను సాకారం చేసుకుంటూ దేశ రాజధాని దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించింది భారతీయ జనతా పార్టీ త్వరలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయనుంది. ఇన్నేళ్ల తర్వాత అధికారంలోకి వస్తుండటంతో నూతన ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారానికి ఘనంగా ఏర్పాట్లు చేస్తోంది. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున సినీ తారలు, పారిశ్రామికవేత్తలను ఆహ్వానించినట్లు తెలుస్తోంది.ఫిబ్రవరి 20న

వివరాలు 2లో



## అర్ధంపర్థం లేని హామీలతో సీఎం గందరగోళం

- వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అడ్రస్ గల్లంతు ఖాయం : ఎంపీ ఈటల రాజేందర్

**హైదరాబాద్, 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** అర్థంలేని హామీలతో సీఎంరేవంత్ ఆయన గందరగోళానికి గురికావడమే కాకుండా, ప్రజలను గందరగోళానికి

వివరాలు 2లో

# కెసిఆర్ హయాంలో రైతు దర్జాగా బతికాడు

- ఇప్పుడేమో బిచ్చమేసినట్లుగా రైతుభరోసా
- రుణమాఫీ పేరుతో రైతులకు టోకరా
- 15వేలు అని చెప్పి అన్నదాతలను మోసం చేశారు
- ఏడాది దాటినా ఎవ్వరికీ ప్రయోజనం లేదు
- ఆమనగల్ రైతు ధర్నాలో కెటిఆర్ విమర్శలు



**రంగారెడ్డి, 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** పదేండ్ల పాటు కేసీఆర్ హయాంలో రైతు ఒక రాజులాగా బ్రహ్మాండంగా బతికాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పదిహేను నెలల కాలంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఎవరికీ న్యాయం చేయలేదు. రైతు రుణమాఫీ, రైతుబంధు, తులం బంగారం, మహిళలకు రూ. 2500 రాలేదు. 420 హామీలిచ్చి దొంగమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాడని విమర్శలు

వివరాలు 2లో



## ఢిల్లీని వెనక్కి నెట్టిన హైదరాబాద్

- పెరుగుతున్న అంతర్జాతీయ పెట్టుబడులు
- గ్రామీణ ప్రాంత ప్రజలూ నగరబాట..

# తెలంగాణ ప్రభుత్వం రైతులకు శుభవార్త

- పంటల రక్షణకు మరో పథకం
- పంటల రక్షణకు సోలార్ పెన్సింగ్ స్కీం పెట్టో యోచన
- డ్రిప్, తుంపర సేద్య పరికరాల అందించేందుకు సిద్ధం
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి



**హైదరాబాద్,ఫిబ్రవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ మరో శుభవార్త చెప్పనుంది. పంటల రక్షణ కోసం కొత్త స్కీం తీసుకురానుంది. దీంతో పాటు.. రైతుల అవసరాలకు సంబంధించిన పరికరాలను అందించే యోచనలో సర్కార్ ఉన్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. అడవి జంతువులు, కోతుల నుండి పంటల రక్షణకు సోలార్ పెన్సింగ్ స్కీంను ప్రవేశపెట్టే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. అంతేకాకుండా.. పామాయిల్‌తో పాటు ఇతర పంటలకు డ్రిప్, తుంపర సేద్య పరికరాలను అవసరం మేరకు రైతులకు అందించాలని ఆదేశాలు

వివరాలు 2లో



## పకడ్బందీగా కొత్త రెవెన్యూ చట్టం అమలు

- భూ భారతి విధివిధానాలు రూపొందిస్తున్నాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** పకడ్బందీగా కొత్త రెవెన్యూ చట్టం అమలుకు భూ భారతి విధివిధానాలు రూపొందిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లోని ఎంసీహెచ్‌ఆర్డీలో రెవెన్యూశాఖ అధికారులతో సమీక్ష జరిపిన పొంగులేటి.. గత సర్కార్ హయాంలోని రెవెన్యూ చట్టంలో అన్నీ లోపాలు,లొసుగులే ఉన్నాయన్నారు. చట్టం తీసుకొచ్చి మూడేళ్ళైనా

వివరాలు 2లో

## కుంచించుకు పోయిన బతుకమ్మ కుంట

- ఆక్రమనలతో ఆనవాళ్లు మాయం
- పునరుద్దరణ పనులు చేపట్టిన హైడ్రా



## కేంద్ర ఎన్నికల ప్రధానాధికారిగా జ్ఞానేశ్ కుమార్

(మొదటి పేజీ తరువాయి)

అమిత్ షా, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా నూతన కమిటీ నియామకం చేస్తున్నదని, సుప్రీంకోర్టులో తీర్పు వచ్చే వరకు ఓపిక పట్టాలని కాంగ్రెస్ పార్టీ కోరింది. అయినప్పటికీ నూతన సిఇసిగా జ్ఞానేష్ కుమార్ నియామకానికే కేంద్రం మొగ్గుచూపింది. 2029 జనవరి 26 వరకూ ఆయన సిఇసిగా కొనసాగనున్నారు. ప్రస్తుత సిఇసి రాజీవ్ కుమార్ పదవీ కాలం మంగళవారంతో ముగిసింది. జ్ఞానేష్‌కుమార్ కేరళ కేడర్‌కు చెందిన 1989 బ్యాచ్ ఐఎఎస్ అధికారి. అంతకుముందు ఆయన హోం మంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలోని సహకార, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వశాఖల కార్యదర్శిగా పనిచేసి, పదవీ విరమణ పొందారు. శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్‌తోసహా అయోధ్య కేసుపై సుప్రీంకోర్టు తీర్పునకు సంబంధించిన విషయాలను చూసేందుకు హోం మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగానికి ఆయన నేతృత్వం వహించారు.

## ఢిల్లీ సిఎం ఎంపికపై నేడు బిజెపి భేటీ

(మొదటి పేజీ తరువాయి)

గురువారం సాయంత్రం 4.30 గంటలకు కొత్త సీఎం ప్రమాణస్వీకారానికి ముహూర్తం ఖరారైనట్లు భాజపా వర్గాలు వెల్లడించాయి. ప్రఖ్యాత రామ్‌లీలా మైదాన్‌లో జరిగే ఈ వేడుకకు కమలదళం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ప్రమాణ స్వీకారానికి ముందు ప్రముఖ కళాకారులతో సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించనుంది. ఇక, 50 మంది సినీతారలు, ప్రముఖ పారిశ్రామికవేత్తలతో పాటు ఇతర దేశాల దౌత్యవేత్తలు, 20 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, డిప్యూటీ సీఎంలు, కేంద్ర మంత్రులు, భాజపా అగ్రనేతలు ఈ కార్యక్రమానికి హాజరవు ఉతన్నట్లు సమాచారం. వీరితోపాటు దిల్లీకి చెందిన పలువురు రైతులు, కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులను కూడా ఆహ్వానించినట్లు సమాచారం. బాబా రాందేవ్, స్వామి చిదానంద, బాబా బాగేశ్వర్ ధీరేంద్రశాస్త్రి వంటి ఆధ్యాత్మిక గురువులు ప్రత్యేక అతిథులుగా హాజరుకానున్నట్లు భాజపా వర్గాలు పేర్కొన్నాయి. 8న వెలువడిన శాసనసభ ఎన్నికల ఫలితా ల్లో భాజపా భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే, ఎన్నికల ఫలితాలు వెలువడి 10 రోజులు అవుతున్నా నూతన ముఖ్యమంత్రి ఎవరనేది ఇంకా తేల్చలేదు. మాజీ సీఎం సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు పర్వేశ్‌వర్మ పేరు సీఎం రేసులో ప్రముఖంగా వినిపిస్తోంది. ఈయన తాజా ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్‌పై విజయం సాధించారు. బుధవారం భాజపా శాసనసభాపక్ష భేటీ జరగనుంది. అందులో కొత్త సీఎంతో పాటు కేబినెట్ మంత్రులను ఎన్నుకోనున్నారు. దీంతో లాంఛనం పూర్తి కానుంది. ఆ తరవాత సిఎం గురువారం ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుంది.

## జెఎన్‌టీయూ విసిగా కిషన్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ ప్రభుత్వం జేఎన్‌టీయూ హైదరాబాద్ యూనివర్సిటీకి వీసీని నియమించింది. వైస్ ఛాన్సలర్ గా టీ కిషన్ కుమార్ రెడ్డిని నియమించింది. వీసీ నియామకానికి సంబంధించిన ఫైల్ పై రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సంతకం చేయడంతో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జేఎన్‌టీయూ వీసీగా కిషన్ కుమార్ రెడ్డి.. పదవీ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి మూడేళ్ల పాటు ఆ పదవిలో కొనసాగనున్నారు. గతేడాది మే 21న ఖాళీ అయిన వర్సిటీ వీసీ పోస్టును భర్తీ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించినా సాంకేతిక కారణాల రీత్యా నియామక ప్రక్రియ వాయిదా పడింది. తాజాగా జేఎన్‌టీయూ హైదరాబాద్ యూనివర్సిటీకి పూర్తిస్థాయి వీసీని ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మరో వైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రం లో పలు యూనివర్సిటీలకు ప్రస్తుతం ఉన్న ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ ల స్థానంలో రెగ్యులర్ వీసీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## పకడ్బందీగా కొత్త రెవెన్యూ చట్టం అమలు

(మొదటి పేజీ తరువాయి)

విధివిధానాలు రూపొందించలేదన్నారు. మేధావులు,నిపుణులతో చర్చించి కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రెవెన్యూ చట్టం భూ భారతిని తీసుకొచ్చిందని చెప్పారు పొంగులేటి. భూ భారతి చట్టం తరతరాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తుందన్నారు. వీలైనంత త్వరగా విధివిధానాల రూపొందించి.. భూ భారతి రెవెన్యూ చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు. భూ భారతి చట్టం పెను మార్పులు తీసుకొస్తుందన్నారు. 2024 డిసెంబర్ 20 తెలంగాణ భూ భారతి 2024 బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. జనవరి 9న తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు.

## వేములవాడ ఉత్సవాలకు సిఎంకు ఆహ్వానం

**హైదరాబాద్,ఫిబ్రవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయంలో శివరాతరి ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మహాశివరాత్రి జాతర మహోత్సవానికి ఆహ్వానించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అర్చకులు, ఆలయ అధికారులు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జూబ్లీహిల్స్ నివాసంలో సిఎం రేవంత్‌ను కలిసి ఆహ్వాన పత్రం అందించారు. ఉత్సవాలకు రావాలని వేడుకున్నారు.

## సైబర్ నేరాల నియంత్రణకు అధిక ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. దేశంలోనే సైబర్ సేఫ్టీలో మన రాష్ట్రాన్ని నంబర్ వన్ గా నిలపడమే మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మొదటిసారి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్‌ను సిఎం రేవంత్ అభినందించారు. తెలంగాణను నంబర్ వన్ సైబర్-సేఫ్ స్టేట్‌గా మార్చడానికి కలిసి పనిచేస్తున్న మీా అందరినీ ఇక్కడ కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. దేశంలో సైబర్ నేరగాళ్లు గత ఏడాది రూ. 22,812 కోట్లు దోచుకున్నారని ఒక అంచనా. ఇది మన ఆర్థిక వ్యవస్థకు, మన పౌరులకు ముప్పు. ఈరోజుల్లో ఫేక్ న్యూస్ అనేది మరో ప్రధానమైన ముప్పు. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారంతో సమాజంలో గందరగోళం ఏర్పడుతుంది. సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ కోసం ఎకో సిస్టమ్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు... మా ప్రభుత్వం నిపుణులు, ఎఐ సంస్థలతో కలిసి పనిచేయడానికి, అన్ని రకాల వనరులు సమకూరుస్తోంది.మనం తెలంగాణను సెక్యూర్ బిజినెస్ హబ్ గా మార్చాల్సి ఉందన్నారు. 1930 నంబర్ ను అందరికీ షేర్ చేయాలని ప్రతీ ఒక్కరినీ కోరుతున్నా.. ఇది 24/7 సైబర్ హెల్ప్‌లైన్ అని అన్నారు. పూర్తిస్థాయిలో పనిచేసే సైబర్ సెక్యూరిటీ బ్యూరో, పౌరులను రక్షించడానికి అంకితమైన సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ ఉన్న అతికొద్ది రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని సిఎం అన్నారు. ఈక్రమంలో సమాజంలో వస్తున్న సవాళ్లను ఎదుర్కోవడానికి అన్ని రకాల ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. సైబర్ క్రైం ను నియంత్రించడంలో దేశంలోనే తెలంగాణ ముందు వరుసలో ఉంది. కానీ సైబర్ క్రైమ్ విభాగాన్ని మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నేరం జరిగిన తరువాత పట్టుకోవడం కాదు.. నేరం జరగకుండా నిరోధించేలా చూడాల్సి ఉందన్నారు. కొంతమంది సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ ను ప్రచారం చేస్తున్నారు. ఫేక్ న్యూస్ తో పాటు ఆర్థిక నేరాలను కూడా నిరోధించాల్సిన అవసరం ఉంది.సైబర్ క్రైమ్ నియంత్రణలో తెలంగాణను దేశానికే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుదామని అన్నారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. 'సాంకేతికతతో మరిన్ని అవకాశాలు లభిస్తాయి. అయితే దానితో కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. డీప్‌ఫేక్, ర్యాన్సమ్‌వేర్, మాల్‌వేర్ వంటివి ఆందోళన కలిగిస్తున్నాయి. సాంకేతికత రెండు వైపులా పదును ఉన్న కత్తిలాంటిది. సైబర్ దాడుల వల్ల ఎన్నో వ్యవస్థలు దెబ్బతింటున్నాయి. ఇటీవల ఎయిమ్స్‌పై సైబర్ దాడి జరిగింది. అమెరికాలో జరిగిన సైబర్ దాడితో విమాన రాకపోకలు స్తంభించాయి. సైబర్ నేరాల వల్ల రూ.15 వేల కోట్లను భారత్ నష్టపోతోంది' అని మంత్రి అన్నారు.14 రాష్ట్రాల నుంచి పోలీసు అధికారులు ఈ కాన్క్లేవ్‌కు హాజరు కావడం ఆనందంగా ఉందని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ అన్నారు. 'సైబర్ నేరాలు యూనివర్సల్ ఛాలెంజ్‌గా మారాయి. వీటిని అరికట్టేందుకు ఈ కాన్క్లేవ్ ఒక మంచి వేదిక. సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రతిష్ఠాత్మక సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నాం. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పనితనానికి కేంద్రం అవార్డులు కూడా ఇచ్చింది. 2024లో సైబర్ నేరాల్లో కాజేసిన రూ.350 కోట్లు సీజ్ చేస్తాం. రూ.183 కోట్లను 18 వేల మంది బాధితులకు అందించాం' అని వివరించారు. ఈ సమావేశంలో 14 రాష్ట్రాల నుంచి పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశం ఇంత విజయవంతం కావడం చాలా సంతోషంగా ఉందని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ అన్నారు. 2024లో సైబర్ నేరాల్లో కాజేసిన రూ.350 కోట్లను సీజ్ చేశామని.. అందులో రూ.183 కోట్లు 18 వేల మంది బాధితులకు అందించామని పేర్కొన్నారు.

## అర్థంపర్థం లేని హామీలతో సీఎం గందరగోళం

(మొదటి పేజీ తరువాయి)

గురిచేస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బీజేపీ అభ్యర్థి సరోత్తం రెడ్డి ఎన్నికల ప్రచారంలో ఈటెల రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు బీజేపీకి మద్దతు పలుకుతున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. పీఆర్సీ ఏమైంది... డీఏలు ఏమయ్యాయని నిలదీశారు. సీపీఎస్ విధానంపై ఎటువంటి నిర్ణయం తీసుకున్నారని అడిగారు. గతంలో యూటీఎఫ్ అభ్యర్థిని గెలిపిస్తే ఒరిగింది ఏమీ లేదని విమర్శించారు. బీజేపీ పాలనలో దేశం సుభిక్షమని.. అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోందన్నారు. ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీకి ఓటు వేస్తామని ఉపాధ్యాయులు చెబుతున్నారని తెలిపారు. ఉపాధ్యాయలకు అండగా ఉంటామని.. సమస్యల పరిష్కారానికి కొట్లాడతామని స్పష్టం చేశారు. కులాన్ని విస్మరించలేమని.. కుల గణన జరగాలన్నారు. కాంగ్రెస్‌కు నిజాయితీ, చిత్తశుద్ధి ఉంటే అధికారికంగా లెక్కలు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రతి నిర్ణయం బూమరాంగ్ అవుతోందన్నారు. 2011 జనాభా లెక్కలకు ఇప్పటి లెక్కలకు పొంతన లేకుండా చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. ప్రజల జీవితాలతో ఆడుకోవద్దని.. డ్రామా కంపెనీలా చేయవద్దని హితవుపలికారు. ఈ దేశాన్ని అత్యధిక కాలం పరిపాలించిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ఈ దేశంలో ఎన్నడైనా ఎక్కడైనా కాంగ్రెస్ బలహీన వర్గాలకు పదవులు కట్టబెట్టిందా అని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో లేదా ఇప్పుడు బలహీన వర్గాలకు చెందిన నేతలు ముఖ్య మంత్రులయ్యారా అని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వం బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకుకి సిద్ధంగా ఉందని వెల్లడించారు. కానీ.. రాష్ట్ర ప్రభుత్వం అందుకు సిద్ధంగా లేదన్నారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన, లగచర్ల భూములు ఇలా ప్రతి విషయంలోనూ రేవంత్ ప్రభుత్వం ప్రజలకు అన్యాయం చేసిందన్నారు. రాబోయే రోజులలలో కాంగ్రెస్ ఎన్నికల హామీలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని, కొట్లాడతామని ఎంపీ ఈటెల రాజేందర్ స్పష్టం చేశారు.

## ఢిల్లీని వెనక్కి నెట్టిన హైదరాబాద్

- పెరుగుతున్న అంతర్జాతీయ పెట్టుబడులు
- గ్రామీణ ప్రాంత ప్రజలూ నగరబాట..



**హైదరాబాద్,ఫిబ్రవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ నగరం విశ్వనగరంగా అభివృద్ధి చెందుతోంది. అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు నగరంలో పెట్టుబడులు పెడుతున్నాయి. దీంతో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు హైదరాబాద్‌లో సెటిల్ అవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు కూడా నగరబాట పడుతున్నారు. నగరంలో మెరుగైన ఉపాధి అవకాశాలు ఉండటంతో సిటీలో సెటిల్ అయ్యేవారి సంఖ్య నానాటికీ పెరుగుతోంది. దీంతో హైదరాబాద్ నగర జన సాంద్రత పెరిగుతోంది. జన సాంద్రత విషయంలో తాజాగా దేశ రాజధాని ఢిల్లీని హైదరాబాద్ వెనక్కి నెట్టింది. తెలంగాణ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్-2024 నివేదిక గణంకాలు వెల్లడించింది. నగరంలో చదరపు కిలోమీటరుకు 18,161 మంది జనాభా సాంద్రత ఉన్నట్లు వెల్లడించింది. ఈ సంఖ్య రాజధాని ఢిల్లీలో చదరపు కిలోమీటరుకు 11,313 మాత్రమే ఉన్నట్లు పేర్కొంది. జన సాంద్రత విషయంలో ఇండియాలో ముంబై తొలి స్థానంలో ఉంది. అక్కడ చదరపు కిలోమీటరుకు 28,508 ఉన్నట్లు గణాంకాల ద్వారా వెల్లడైంది. ప్రపంచంలో అత్యంత జనసాంద్రత కలిగిన నగరంగా ఫిలిప్పిన్స్‌లోని మనీలా నిలిచింది. అక్కడ ఒక చదరపు కిలోమీటరులో 43,079 మంది నివసిస్తున్నారు. అయితే వేగవంతమైన పట్టణీకరణ ఓ సవాల్ లాంటిదేనని నిపుణులు అంటున్నారు. అది రెండు వైపులా పదును ఉన్న కత్తి లాంటిందని చెబుతున్నారు. జనాభా పెరుగుదలతో ఓ వైపు హైదరాబాద్ నగరం వృద్ధి పథంలోకి వెళ్తున్నా.. అదే సమయంలో అందుకు అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించటం ప్రభుత్వానికి శక్తికి మించిన పని అంటున్నారు. పెరగుతున్న జనాభా మౌలిక సదుపాయాలు, ప్రజా సేవలు, ఇండ్ల నిర్మాణంపై ఒత్తిడిని పెంచుతాయని చెబుతున్నారు. ఇదిలా ఉండగా.. ఓ వైపు హైదరాబాద్ నగరంలో జన సాంద్రత పెరుగుతుండగా.. తెలంగాణలో మాత్రం పరిస్థితి వేరుగా ఉంది. 2011 జనాభా లెక్కల డేటా ప్రకారం.. రాష్ట్ర జనాభా 3.5 కోట్లుగా ఉంది. తెలంగాణ మొత్తం 1,12,077 చదరపు కిలోమీటర్ల భౌగోళిక విస్తీర్ణాన్ని కలిగి ఉంది. చదరపు కిలోమీటరుకు 312 మంది జనాభా సాంద్రతను కలిగి ఉంది. 2031 నాటికి ఇది మరింత తగ్గే ఛాన్స్ ఉందని నిపుణులు చెబుతున్నారు. రాష్ట్రంలో యువ జనాభా కూడా తగ్గుతున్నట్లు అంచనా వేస్తున్నారు. 2031 నాటికి 39 ఏళ్ల వయస్సు లోపు ఉన్నవారి జనాభా 0.23 శాతం తగ్గే ఛాన్స్ ఉందని అంటున్నారు. అదే సమయంలో 40 ఏళు పైబడిన వారి సంఖ్య పెరుగుతుందని.. దీని కారణంగా రాష్ట్రంలో వృద్ధ జనాభా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ అంశం ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది.

## తెలంగాణ ప్రభుత్వం రైతులకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చారు. దీంతో పాటు.. రాష్ట్ర అవసరాలు తీర్చే విధంగా కూరగాయల సాగు పెంపునకు పెరి అర్బన్ క్లస్టర్లను ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు. జూన్ మొదటి వారంలోపు రాష్ట్రంలో మరో ఆయిల్ పామ్ కర్మాగారం అందుబాటులోకి రానుందని.. మరో రెండు ఫ్యాక్టరీల నిర్మాణ పనులు ఆరంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. అలాగే.. మెకడమియా పంట సాగుకు అవసరమైన పరిస్థితులను.. అనువైన ప్రాంతాలను అధ్యయనం చేయాల్సిందిగా ఉద్యానశాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రగతి చూపని ఆయిల్ పామ్ కంపెనీలపై చర్యలు ఆరంభించాలని.. ఇప్పటికే విశ్వతేజ ఆయిల్ పామ్ కంపెనీకి ఇచ్చిన అనుమతులు రద్దు చేసినట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. రైతులను ఆదుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం తాజాగా రైతు భరోసా నిధులను విడుదల చేసిన సంగతి తెలిసిందే.. మొత్తం మూడు ఎకరాల వరకు సాగులో ఉన్న భూములకు రైతు భరోసా నిధులు జమ చేశారు. మొదటగా ఒక ఎకరం ఉన్నవారికి, మరోసారి రెండు ఎకరాలు ఉన్నవారికి, ఈనెల 12న మూడు ఎకరాల ఉన్న రైతుల అకౌంట్లో రైతు భరోసా నిధులను జమ చేసింది.

## కెసిఆర్ హయాంలో రైతు దర్జాగా బతికాడు

(మొదటి పేజీ తరువాయి)

గుప్పించారు. రంగారెడ్డి జిల్లా ఆమన్‌గల్‌లో ఏర్పాటు చేసిన రైతు దీక్షలో కేటీఆర్ ప్రసంగి ంచారు. సొంత నియోజ కరవ్గరం, సొంత తాలుకాలో కూడా ఒక్కపని చేయలేదు. సొంతూరికి, అత్తగారి ఊరికి ఏం చేసిండో అడుగదామని వచ్చానని కేటీఆర్ తెలిపారు. రూ. 2 లక్షల రుణమాఫీ చాలా మందికి కాలేదు. రైతుబంధు కూడా రాలేదు. టకీటకీమని పైసలు పడలేదు. గత 6 నెలల నుంచి అన్ని జిల్లాల్లో తిరుగుతున్నాం. గత పదేండ్లలో మోటార్లు కాలలేదు.. ట్రాన్స్‌ఫార్మర్లు పేలలేదు. అప్పుడు అప్పు అడిగే పరిస్థితి లేదు. నాట్లు వేసే నాటికి రైతుబంధు పడుతుండే. రేవంత్ రెడ్డి కొత్త పదం పట్టుకుని టకీ టకీమని పడుతాయ్ అన్నాడు. టకీ లేదు టుక్ లేదు అని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. రైతుబంధు కేసీఆర్ బిచ్చమేసినట్లు రూ. 10 వేలు ఇస్తుండు.. నేను రూ. 15 వేలు వేస్తా అన్నాడు. కనీసం 10 శాతం మందికి కూడా రైతుబంధు ఇవ్వలేదు. ఒకేసారి రుణమాఫీ చేస్తా అని అన్నాడు. చారణా కూడా రుణమాఫీ చేయలేదు. 10 శాతం మందికి కూడా బోనస్ పడలేదు అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పాలనతో ఏ వర్గమూ సంతోషంగా లేదని కేటీఆర్‌అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని ఆ పార్టీ నేతలు మళ్లీ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు మళ్లీ మోసపోతే ఎవరూ కాపాడలేరన్నారు. 'కేసీఆర్ హయాంలో రైతు రాజులా బతికాడు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక సోనియాగాంధీ పుట్టినరోజు రెండుసార్లు వచ్చింది.. కానీ రుణమాఫీ 25 శాతం కూడా కాలేదు. 35 సార్లు దిల్లీ విమానం ఎక్కారు.. 35 పైసలూ తీసుకురాలేదు. అప్పులు కట్టలేదని రైతుల తలుపులు ఎత్తుకెళ్లారు.. రేపో మాపో పుస్తెలతాడు కూడా లాక్కెళ్లిపోతారు. ఓట్ల కోసం ఇంటికి వచ్చే కాంగ్రెస్ నేతలను నిలదీయాలి. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ అని డ్రామాలు చేస్తున్నారు. రేవంత్ రెడ్డికి రియల్ ఎస్టేట్ తప్ప స్టేట్ గురించి తెలియదు. సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్‌తో పాటు సొంత ఊరు, అత్తగారి ఊరు కల్వకుర్తిలో ఏమైనా చేశారా? అని అడగడానికి ఇక్కడకు వచ్చాం. కులగణన పేరుతో బీసీలను రేవంత్‌రెడ్డి మోసం చేశారు' అని కేటీఆర్ ఆరోపించారు. మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కుంచించుకు పోయిన బతుకమ్మ కుంట

- ఆక్రమనలతో ఆనవాళ్లు మాయం
- పునరుద్ధరణ పనులు చేపట్టిన హైడ్రా




**హైదరాబాద్,ఫిబ్రవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** అంబర్ పేటలోని బతుకమ్మ కుంట పునరుద్ధరణన పనులను హైడ్రా మొదలు పెట్టింది. పునరుద్ధర లో భాగంగా మంగళవారం బతుకమ్మ కుంటలో హైడ్రా పూడిక తీత పనులు చేపట్టింది. ఇందులో భాగంగా కుంటలో జేసీబీతో కొంత మేర మట్టి తీయగానే నీళ్లు బయటకు వచ్చాయి. గతంలో ఇక్కడ చెరువు ఉండటం వల్లనే నీళ్ళు బయటపడ్డాయని హైడ్రా అధికారులు చెబుతున్నారు. అంబర్ పేట మండలం బాగ్ అంబర్ పేట్ లోని సర్వే నంబరు 563 లో 1962- -63 లెక్కల ప్రకారం 14.06 ఎకరాల విస్తీర్ణంలో బతుకమ్మ కుంట ఉంది. బఫర్ జోన్ తో కలిపి మొత్తం16.13 ఎకరాలు. అయితే తాజా సర్వే ప్రకారం అక్కడ 5.15 ఎకరాలు మాత్రమే మిగిలింది. దీన్ని హైడ్రా పనరుద్ధరిం చేందుకు చర్యలు చేపట్టింది. ఇక్కడ ఉంటున్న వారికి సమస్య లేకుండా చెరువును పునరుద్ధరించనున్నారు అధికారులు. బ్యూటిఫికేషన్?చేపట్టనున్నారు. ఒకప్పటి ఎర్రకుంటనే కాలక్రమంలో బతుకమ్మ కుంటగా మారిందని స్థానికులు చెబుతున్నారు. రెవెన్యూ రికార్డులు కూడా ఇదే విషయాన్ని చెబుతున్నాయి. కాలక్రమంలో బతుకమ్మకుంటలో చెత్త, నిర్మాణ వ్యర్థాలు పోయడంతో చెరువు ఆనవాళ్లు లేకుండా పోయిందంటున్నారు. అంబర్?పేట పరిధిలోని బతుకమ్మ కుంట స్థలం తమదేనంటూ ఎడ్ల సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌ను 2025 జనవరి 8న హైకోర్టు కొట్టేసింది. హైడ్రాకు అనుకూలంగా తీర్పునిచ్చింది. దీంతో హైడ్రా పునరుద్ధరణ చర్యలు చేపట్టింది.

## కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరగరాదు

- ఎపి ప్రభుత్వం అక్రమంగా నీటిని తరలిస్తోంది
- నీటిపారుదలశాఖ మంత్రుల భేటీలోమంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి



**హైదరాబాద్,ఫిబ్రవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరగకుండా కేంద్రం తక్షణమే జోక్యం చేసుకోవాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కోరారు. ఏపీ ప్రభుత్వం కృష్ణాజలాలను అక్రమంగా తరలిస్తోందని, కేంద్రం అడ్డుకోవాలన్నారు. జయపురలో కేంద్ర జలశక్తిశాఖ ఆధ్వర్యంలో జరిగిన నీటిపారుదలశాఖ మంత్రుల సమావేశంలో పాల్గొన్న ఉత్తమ్.. నీటి నిల్వ సదుపాయాలు, నీటి సరఫరా నిర్వహణపై ప్రజెంటేషన్ ఇచ్చారు. కృష్ణా జలాల వినియోగాన్ని లెక్కించేందుకు టెలిమెట్రీ ఏర్పాటు చేయాలని కోరారు. 55 కిలోమీటర్ల పొడవునా చేపడుతున్న మూసీ పునరుజ్జీవ, అభివృద్ధి ప్రాజెక్టుకు కేంద్రం నిధులివ్వాలని.. గంగా, యమునా పునరుద్ధరణ తరహాలో మూసీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని మంత్రి అన్నారు. మూసీ వెంట ట్రంక్, సీవరేజ్ నెట్ వర్క్ కోసం రూ.4వేల కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌కు గోదావరి జలాలను తరలించే పనులకు రూ.6వేల కోట్లు ఇవ్వాలని కోరారు. కృష్ణా ట్రైబ్యునల్ తీర్పు త్వరగా వచ్చేలా కేంద్రం చొరవ తీసుకొని తెలంగాణకు న్యాయం చేయాలన్న ఉత్తమ్.. పాలమూరు - రంగారెడ్డి, సమ్మక్క-సారక్క, సీతారామసాగర్ ప్రాజెక్టులకు నీటి కేటాయింపుల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పనులు కొనసాగుతోన్న సాగునీటి ప్రాజెక్టులకు తక్కువ వడ్డీతో రుణాలు సమకూర్చాలని, రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల్లో పూడికతీతకు అయ్యే వ్యయాన్ని కేంద్రమే భరించాలని కోరారు. మేడిగడ్డ ఆనకట్టకు సంబంధించి ఎన్డీఎస్ఏ విచారణ నివేదిక త్వరగా ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వానికి తగిన కార్యాచరణ సూచించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# "యంగ్ జీనియస్" అవార్డులలో కాటాపూర్ విద్యార్థిని దిడ్డి అనమిక



**ములుగు జిల్లా, ఫిబ్రవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** తాడ్వాయి ప్రముఖ సామాజిక సేవా సంస్థ "సుచిరిండియా ఫౌండేషన్" 32వ సర్ సివి రామన్ టాలెంట్ సెర్చ్ పరీక్షను జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలో వివిధ పాఠశాలల్లో నిర్వహించింది. అందులో భాగంగా కాటాపూర్ గ్రామానికి చెందిన హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం తేజస్వి, హై స్కూల్ ఎర్రగట్టు గుట్ట హైస్కూల్లో చదువుతున్న, దిడ్డి మోహన్ రావు– నాగమణి లో ఏకైక పుత్రిక "అనమిక" జాతీయ స్థాయి సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి, "సర్ సివి రామన్ యంగ్ జీనియస్ అవార్డు" సాధించారు. ఇందులో భాగంగా సోమవారం సుచిండియా నిర్వ నిర్వాహకులు అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సుచిన్యా ఫౌండేషన్ నిర్వాహకులు లయన్ కిరణ్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఈ అవార్డు అందజేయడంలో చాలా సంతోషంగా ఉంది అన్నారు. సుచిరిండియా ఫౌండేషన్ పాఠశాల విద్యార్థులు దాగి ఉన్న ప్రతిభను గుర్తించి అవార్డులు మరియు రివార్డులతో వారిని ప్రోత్సహించడంలో ముందంజలో ఉంటుందన్నారు. సంవత్సరాలుగా, ఫౌండేషన్ యువ ప్రతిభను శక్తివంతం చేయడంలో ముందంజలో ఉంది, తదుపరి తరం నాయకులు, ఆవిష్కరణలను పెంపొందించడానికి దాన్నిబద్ధతను బలో చేస్తుందని చెప్పారు. తొమ్మిదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన దిడ్డి అనమిక విద్యార్థినికి మండల ప్రముఖులు ప్రశంసలు తెలియజేశారు.

# పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈఓ



**మొగులపల్లి, ఫిబ్రవరి 18 (పీసీడబ్ల్యూ న్యూస్):** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పది జీపీఏ సాధనే లక్ష్యంగా శ్రద్ధగా చదవాలని డిఇఓ ముద్దమల్ల రాజేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తో పాటు, మొట్లపల్లి, పిడిసిల్ల, ముల్కలపల్లి, పాఠశాలలను డీఈఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల రికార్డులను, విద్యార్థుల ప్రగతి రికార్డులను, ఉపాధ్యాయుల డైరీలను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ. ప్రతి విద్యార్థి పది జీపీఏ సాధించడమే లక్ష్యంగా ఎంచుకొని ఏకాగ్రతతో చదవాలన్నారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకొని సందేహాలు నివృత్తి చేసుకోవాలి అన్నారు. పరీక్ష హాలులో ఒత్తిడి లేకుండా పరీక్ష రాసే విధానం, సమయభావం, రాత శైలి ఆకర్షణీయంగా ఉండుటకు పాటించే విధానం, ఓఎంఆర్ ఉపయోగించే తీరు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం నిర్వహించే ప్రత్యేక తరగతుల తీరు, సాయంకాలం ప్రత్యేక తరగతుల సమయంలో అందిస్తున్న అల్పాహారం మెనూ, మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని ఐఎఫ్పి ప్యానల్(%ూజుణ ౧౦% లు)ను ఉపయోగించి విద్యార్థులను ఆకట్టుకోవడం తోపాటు పూర్తిగా అర్థమయ్యే విధంగా బోధన జరగాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి విద్యార్థికి ఆఫర్ ఐడి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, 100% ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఆయన వెంట జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ దుప్పటి రాజగోపాల్ ఉన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పింగిలి విజయపాల్ రెడ్డి, నరసింహస్వామి, శ్రీనివాస్, మహేష్, కోటేశ్వర్, శ్రీమంజరి, వెంకన్న, అనిల్ కుమార్, సంపత్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిజెపి బలపరిచిన అభ్యర్థి సరోత్వం రెడ్డిని గెలిపించండి

**● మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్**



**నర్సంపేట, ఫిబ్రవరి 18, (పిసిడబ్ల్యూ న్యూస్):** నల్గొండ–వరంగల్– ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీగా బిజెపి బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి కి మీ అమూల్యమైన ఓటు మొదటి (1) ప్రాధాన్యత కి వేసి గెలిపించగలరని ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ పాల్గొని ఉపాధ్యాయ ఓటర్లను కలిసి ఓటుని అభ్యర్థించడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ పులి సరోత్తం రెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయునిగా మూడున్నర దశాబ్దాలకు పైగా అనుభవమున్న వారని, ఆది నుండి ఉపాధ్యాయుల సమస్యల గురించి గళం ఎత్తుతూనే ఉన్నారని, జిఓ 317 వలన ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పోరాడారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉండి, ఉపాధ్యాయుల సమస్యలను అర్థం చేసుకొని, సమస్యల పరిష్కారానికై పోరాడిన వారిలో సరోత్తం రెడ్డి ముఖ్యులని అన్నారు.ఓటర్ల వారి అభిప్రాయ సలహాలు తీసుకొని మొదటి ఓటు బిజెపికి వేయాలని ప్రతి ఒక్క ఓటర్లకు విన్నవించుకోవడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్, ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, పరకాల కాంటెస్ట్ అభ్యర్థి కాళీ ప్రసాద్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు,గుగులోత్ స్వరూప, బైరి మురళీకృష్ణ మల్లాడి తిరుపతిరెడ్డి, రాంబాబు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ మరియు మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# చలో విద్యుత్ సౌదాను విజయవంతం చేయండి

**● టివిఏసీ జేఏసీ జిల్లా చైర్మన్ తిప్పారపు రాజు**



**మొగులపల్లి, ఫిబ్రవరి 18 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఫిబ్రవరి 20న చలో విద్యుత్ సౌదాను విజవంతం చేయండని టీవిఏసి జేఏసీ జిల్లా చైర్మన్ తిప్పారపు రాజు పిలుపునిచ్చారు. మొగులపల్లి సెక్షన్ ఆఫీస్ లో జరిగిన ఆర్టిజన్ చైతన్య సదస్సులో తిప్పారపు రాజు పాల్గొని గోడ పత్రికలు ఆవిష్కరించి మాట్లాడుతూ. విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ పోస్టులోకి కన్వర్షన్ చేయాలని. విద్యార్హతను బట్టి ఐటిఐ చేసిన వారికి జేఎల్ఎం డిగ్రీ చేసిన వారికి జూనియర్ అసిస్టెంట్ టెన్త్ క్లాస్ చదివిన వారికి ఆఫీస్ సబార్డినేట్ డిప్లమో చేసిన వారికి సబ్ ఇంజనీర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో ఎన్నికల ముందు ప్రస్తుత విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క పాదయాత్రలో భాగంగా వినతి పత్రం ఇవ్వడం జరిగిందని. కార్మికులకు మా ప్రభుత్వం వచ్చిన వెంటనే కన్వర్షన్ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారూ. అలాగే జేఏసీ జిల్లా కన్వీనర్ మోత్కూరి కోటి మాట్లాడుతూ. ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాదయాత్రలో సందర్భంగా ఆర్టిజన్ కార్మికుల సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఖచ్చితంగా మీకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం వచ్చి 14 నెలలు దాటింది ప్రభుత్వానికి సమయం కూడా ఇచ్చాము అయినా కూడా కార్మికుల సమస్యలు తీర్చలేదు ఆర్టిజన్ కన్వర్షన్ సాధనలో భాగంగా ఎస్పీడీసీఎల్ ఎన్పీడీసీఎల్ ఆఫీసుల వద్ద ధర్నా చేయడం జరిగింది. సుమారు ఐదు రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు సర్కిల్ ఆఫీసుల వద్ద చేపట్టడం జరిగింది. ఆర్టిజన్ కన్వర్షన్ బస్సుయాత్ర తెలంగాణ లో ఉమ్మడి జిల్లాల ప్రతిపాదికన కూడా వేలమంది ఆర్టిజన్లను ఐక్యత చేశాము. పలుమార్లు ఎమ్మెల్యేలకు మంత్రులకు ఎమ్మెల్సీలకు ఆర్టిజన్ కన్వర్షన్ సమస్యలపై వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయడం వలన సంస్థపై ఏలాంటి ఆర్థిక భారం పడదని తెలియజేశారు ఈనెల 20వ తేదీన చలో విద్యుత్ సౌధ కార్యక్రమం నిర్వహిస్తున్నాం ట్రాన్స్కో జెన్కో సిఎండి కి వేలాది మందితో మెమోరాండం ఇవ్వడం జరుగుతుంది అయినా కూడా ఈ సమస్యను పరిష్కరించకుంటే ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ చేయకపోతే భవిష్యత్తులో మెరుపు సమ్మెకు అయినా వెళ్లడానికి వెనకడబోమని తెలియజేశారు తక్షణమే ప్రభుత్వం మేనేజ్మెంట్ స్పందించి చర్చలకు పిలిచి ఆర్టిజన్ కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నవీన్ దేవేందర్ రెడ్డి మోతే బాబురావు సామర్ల బిక్షపతి మహేందర్ రెడ్డి చంద్రయ్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమెన్స్ సేఫ్టీ పై పోలీస్, షీటీం ఆధ్వర్యంలో అవగాహన

**● అమ్మాయిలను వేధిస్తే కొత్త చట్టాల ప్రకారం కఠిన చర్యలు: ఎస్సై తిరుపతి , సునంద**




**బయ్యారం, ఫిబ్రవరి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా ఎస్పీ సుధీర్నాథ్ కేకన్. ఆదేశాల మేరకు మండలం లోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ తిరుపతి,ఆర్ ఎస్ ఐ సునంద ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు అమ్మాయిలను, మహిళలను వేధిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, బిఎన్ఎస్ చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. పోలీసు చట్టాలపై మహిళలకు అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరాల పట్ల తల్లిదండ్రులకు అవగాహన కలిగి ఉండే విధంగా చెప్పాలని,మొబైల్ ఫోన్ లో తెలియని నెంబర్ల నుండి వాట్సఅప్,ఇతర లింకులు కానీ ఓపెన్ చేయక పోవడం మంచిదని మనకు తెలియని న్యూడ్ ఫోన్ కాల్ కానీ లిఫ్ట్ చేయవద్దని వాటి వల్ల మన బ్యాంకులోని అకౌంట్లో డబ్బులను తస్కరించి ఇతర బ్లాక్ మెయిలింగ్ లకు పాల్పడే అవకాశం ఉందని తెలిపారు. ఏదైనా అనుకోని సంఘటన అమ్మాయిలకు జరిగితే మీ మొబైల్ నుండి 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి సమస్యను పరిష్కరించు కోవచ్చని సూచించారు.అదే విధంగా 100 కాల్ చేసి పోలీసులు సహకారం తీసుకోవచ్చని తెలిపారు. షీ టీమ్స్ వాట్సాప్ నెంబర్ 8712656935 కి సమాచారం తెలియ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ దేవేంద్ర చారి ఇతర అధ్యాపకులు లావణ్య, పార్వతి ,సౌభాగ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థిని గెలిపించుకుందాం

**● నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్**

**నర్సంపేట, ఫిబ్రవరి 18, (పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట పట్టణంలోని విజ్ డమ్ హైస్కూల్ లో పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ హాజరై కరపత్రాలను ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 27న జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి (ఎమ్మెల్సీ) అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ గెలుపు కోసం బీసీ సంఘాలు, ఉపాధ్యాయులు, ఉద్యమకారులు, సామాజిక సంఘాలతో పాటు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బీసీ సంక్షేమ సంఘం మండల, గ్రామ నాయకులు మీ గ్రామాలలో ఉన్న ఉపాధ్యాయులను కలిసి బీసీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ విజయం కోసం కృషి చేయాలని డ్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా కార్యదర్శి మరియు చెన్నారావుపేట మండల ఇంచార్జ్ చెన్నూరి రవి ముదిరాజ్, పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, మారపాక రమేష్ లతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# చిన్నమైల్ అంజిరెడ్డిని పట్టభద్రుల ఎన్నికల్లో గెలిపించాలి

**- పట్టభద్రుల సమావేశంలో గోదావరి అంజిరెడ్డి**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉమ్మడి మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో చేగుంట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మండల పట్టభద్రులను, ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులను, అలాగే విశ్రాంత ఉద్యోగులను కలిసి ఈ నెల 27 న జరగబోయే ఉమ్మడి కరీంనగర్, మెదక్ , అదిలాబాద్ , నిజామాబాద్ పట్టభద్రుల ఎన్నికల్లో అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరిన బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి. ఈ కార్యక్రంలో పార్టీ కార్యకర్తలు పట్టభద్రుల తదితరుల పాల్గొన్నారు.

# పంచాయతి కార్యదర్శి తాత్కాలిక తొలగింపు

**- ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ వల్లూరు క్రాంతి**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా కంది మండలం తూనికల తాండ పంచాయతి సెక్రటరీగ ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న రేఖను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతకు ముందు సదాశివపేట్ వెల్టూరు గ్రామ పంచాయితీ కార్యదర్శిగ విధులు నిర్వర్తిస్తున్న సమయంలో రేఖ 4లక్షల రూపాయలు పంచాయతి నిధులు దుర్వినియోగం చేయడమే కాకుండా పుస్తకాల నిర్వహణలో కూడా నిర్లక్ష్యం వహించినట్లు నిర్ధారణ కావడంతో ఉత్తర్వులు జారీ చేశామని కలెక్టర్ చెప్పారు.

# పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు చిరుకానుక

**- టీయూడబ్ల్యూజే (ఐజేయూ)జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్**



**కురవి, ఫిబ్రవరి.18(పిసిడబ్ల్యూ న్యూస్):** టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లాఅధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ పుట్టినరోజును పురస్కరించుకుని జెడ్పీహెచ్ఎస్ కొత్తూర్ (సి) పాఠశాలలో 10 వ తరవతి విద్యార్థులకు పరీక్షలో ఉపయోగపడే విధంగా ప్యాడ్లు, పెన్నులు, ఎరేజర్, పెన్సిల్ లను అందజేయడం జరిగింది. తన ప్రతి పుట్టినరోజు కు ఇదే పాఠశాలలో ఇవ్వడం ఆనవాయితీగా కొనసాగుతుంది.. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సీరోల్ యంఈఓ ఇస్లావత్ లచ్చిరాం నాయక్ , స్థానికులు మలిశెట్టి వేణు, కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుల పరామర్శ

**టేకుమట్ల ఫిబ్రవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలం బోర్నపల్లి గ్రామంలో ని పెండల శ్రీనివాస్ గారి తండ్రి పెండల రాములు గారు అకాల మరణం చెందడంతో, మృతుడి యొక్క కుటుంబ సభ్యులను టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పరామర్శ చేసి మనో ధైర్యం నింపడం జరిగిందిఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి టేకుమట్ల మాజీ ఎంపీటీసీ ఆది రఘు, నెరెళ్ల రామకృష్ణ గౌడ్, రేణిగుంట్ల సమ్మయ్య, ఎర్ర సమ్మయ్య, మదనయ్య, రాయమల్లు, బక్కయ్య, రవీందర్, రాజమల్లు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు



PCW తెలుగు దినపత్రిక

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా ప్రచారం





**గంగాధర, ఫిబ్రవరి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారి ఆదేశాల మేరకు ఈరోజు గంగాధర మండలంలోని ర్యాలపల్లి,లింగంపల్లి, చెర్లపల్లి, కొండాయిపల్లి గ్రామాలలో పట్టభద్రుల ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాల్సిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది,మరియు అందుబాటులో లేని ఓటర్లతో ఫోన్ లో మాట్లాడి ఓటు వేయాలని కోరడం అంతేకాకుండా కొత్త ఓటర్లకు ఎలా ఓటు వేయాలో వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గంగాధర మండల కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసి అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం





**గంగాధర, ఫిబ్రవరి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండలం నూకపెల్లి గ్రామానికి చెందిన చెవులమద్ది స్రవంతి 8 నెలల గర్భివతి బిడ్డతో సహా మృతి చెందిన విషయం తెలుసుకున్న చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారు ఈరోజు నూకపెల్లి గ్రామంలో అంతిమా యాత్రలో పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన గౌరవ చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్. శ్రీ మేడిపల్లి సత్యం మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కురవి వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలలో మల్కాజ్గిరి ఎంపీ: ఈటల రాజేందర్

**- స్వాగతం పలికిన సీరోల్ మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు: దిలీప్, ఆంజనేయులు**



**మహబూబాబాద్, ఫిబ్రవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** బిజెపి రాష్ట్ర నాయకులు మరియు మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మహబూబాబాద్ మరియు ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా కురవి వీరభద్ర స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది. వారిని సీరోల్ మండల బిజెపి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు జోగి దిలీపు జోగి వీరాంజనేయులు శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ యొక్క కార్యక్రమంలో బీసీ మండల అధ్యక్షులు వర్రె. యాకయ్య , జనరల్ సెక్రెటరీ వీరన్న , మహిళా నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి కుంగ్ ఫూ కరాటే పోటీలలో గోల్డ్ మెడల్స్ సాధించిన నరేంద్ర విద్యార్థులు



**గంగాధర, ఫిబ్రవరి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని లక్ష్మీదేవి పల్లెలో నరేంద్ర విద్యాలయం నుండి రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాష్ట్రస్థాయి కరాటే కుంగ్ ఫూ పోటీలలో గోల్డ్ మెడల్స్ సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర రాజేశం తెలిపారు. సిరిసిల్ల జిల్లాలో జరిగిన స్పార్క్ కుంగ్ ఫూ అకాడమీ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీలలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా ఇందులో నరేంద్ర విద్యాలయం నుండి ఆరవ తరగతి విద్యార్థులు నందిత్, రోహిత్ లు గోల్డ్ మెడల్ సాధించగా, ఆశీస్ విద్యార్థి బ్రోంజ్ సాదించిన్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు కరాటే తో పాటు, యోగ,మెడిటేషన్ వంటి అంటే వాటిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలతో పాటు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. చదువుతోపాటు విద్యార్థులకు అన్ని రంగాలను అవగాహన పెంచుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జి గోపాల్ రెడ్డి, కరాటే మాస్టర్ విష్ణు, అధ్యాపక బృందం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## దండాలయ్య లింగమంతుల స్వామి..

- **ఆ స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సల్లగుండాలి....**
- **లింగమంతుల స్వామి యాదవుల ఆరాధ్య దైవం..**
- **జాతరలు తెలంగాణ సాంస్కృతిక వారధులు: నీలం మధు ముదిరాజ్..**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉమ్మడి నల్గొండ జిల్లా సూర్యాపేట నియోజకవర్గం దురాజ్ పల్లిలో జరిగే తెలంగాణ రెండవ పెద్ద జాతరైన పెద్దగట్టు (గొల్లగట్టు) లింగమంతుల స్వామి ని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ మంగళవారం స్థానిక నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నీలంకు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ తెలంగాణలో నిర్వహించే జాతరలు మన సంస్కృతి సాంప్రదాయాలకు వారధి అన్నారు. జాతరల తో గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం అలవడంతో పాటు ప్రజల మధ్య ఐక్యమత్యం వెల్లివిరుస్తుందన్నారు. తెలంగాణలోని రెండవ అతిపెద్ద జాతరైన పెద్దగట్టు(గొల్లగట్టు) లింగమంతుల స్వామి యాదవుల ఆరాధ్య దైవం అన్నారు. డిల్లెం బల్లెం శబ్దాలతో ఓ లింగ నామస్మరణతో తమ వారంతా బాగుండాలంటూ మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు. రెండేళ్లకు ఒకసారి ఐదు రోజులపాటు జరిగే ఈ జాతర ఉత్సవాలను ప్రజలంతా ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆ స్వామి వారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలంతా సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు %ణతీ% రామ్మూర్తి యాదవ్, %వీజూూా% రాష్ట అధ్యక్షులు పులి దేవేందర్,తుంగతుర్తి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్,%వీజూూా% జిల్లా అధ్యక్షులు కోల కరుణాకర్, అశోక్, లింగన్న, ప్రసాద్,నరేష్,మహేష్,మనోహర్, వినయ్, కోటి, వికాస్, ఉత్సవ నిర్వహకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు

- **విద్యా వ్యవస్థ బాగుపడితేనే రాష్ట్రం బాగుపడుతుంది**
- **ఉద్యమ స్ఫూర్తి ఉన్న వారిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్నుకుంటేనే సమస్యలు పరిష్కరించబడతాయి**
- **వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి**




**ఖమ్మం, ఫిబ్రవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** విద్యా వ్యవస్థ బాగుపడితేనే ఆ రాష్ట్రం బాగుపడుతుందని, తరగతి గదిలో విద్యార్థిని తీర్చిదిద్ది ఈ దేశ ఉత్తమ పౌరులును చేసే ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు అని, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పాటుపడే ఉద్యమ స్ఫూర్తిగల వ్యక్తులను ఎన్నుకోవాలని వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ... ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కార్యకర్త స్థాయి నుండి టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశానన్నారు. విద్యా పరిరక్షణ కమిటీ నల్లగొండ జిల్లా కన్వీనర్ గా పనిచేస్తూ.. ప్రొఫెసర్ హరగోపాల్ తో కలసి అఖిలభారత విద్యా పోరాట యాత్ర చేశానన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యావంతుల వేదిక ఉపాధ్యాయ జేఏసీలో పనిచేసి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదవీ విరమణ పొందినప్పటికీ ఉపాధ్యాయ ఉద్యమాల్లో కొనసాగుతున్ననన్నారు. గత 40 సంవత్సరాల నుండి ఉపాధ్యాయ ఉద్యమంలో అన్ని సమస్యల పట్ల అవగాహన ఉన్నవాడిగా... కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేసేందుకు, స్పెషల్ టీచర్స్ కు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరి చేయించేందుకు, అన్ని యాజమాన్యాలలో ఉన్న పాఠశాలలను ఒకే ఎడ్యుకేషన్ బోర్డు కిందికి తీసుకొచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గత పది సంవత్సరాలుగా విద్యావ్యవస్థ కుంటుపడిందని, కస్తూరిబా, మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలల పరిస్థితులు ఘోరంగా ఉన్నాయని, అందులో పని చేసే సిబ్బందికి బేసిక్ జీతాలు లేవని, హెల్త్ కార్డులు లేవని, వారి జీతం 10వ తారీకు తర్వాతనే పడటం బాధాకరం అన్నారు. వాటన్నింటి సమస్యల పరిష్కారం కోసం బాధ్యతగా పనిచేస్తానన్నారు. ప్రొఫెసర్ కోదండరాం చొరవుతో ప్రభుత్వంచే 25వేల మంది ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ కల్పించారు. భవిష్యత్తులో ప్రొఫెసర్ కోదండరాం సహకారంతో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో ఎన్నికల్లో నిలబడుతున్నారని, ఓటుకు నోటు, దావత్ లు ఇచ్చి ప్రలోభాలకు గురి చేస్తున్నారని, లక్షలు ఖర్చు చేసి మంది మార్బలంతో నామినేషన్లు వేస్తున్నారు అటువంటి వారిని నమ్మొద్దని బుద్ధజీవులైన ఉపాధ్యాయులు, ఆచార్యులు టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఫిబ్రవరి 27న జరగే ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యతను ఇచ్చి ఆశీర్వదించాలని పనాల గోపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు, ఖమ్మం జిల్లా కన్వీనర్ వి. బాబు, ఖమ్మం జిల్లా నాయకులు జంగిపల్లి రవి, బి ప్రసాద్, లేళ్ల నరసింహారావు, సర్దార్, దేవదాస్, రాజేందర్, నాగేశ్వరావు, నల్గొండ జిల్లా నాయకులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్షిప్ విద్యార్థులకు సన్మానం

- **వైజాగ్ సెకండ్ ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే, వికారాబాద్ నేషనల్ లెవెల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్న విద్యార్థులను సన్మానించిన బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి పృథ్వీరాజ్**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణంలోని శాంతినగర్‌లో ఉన్న ఆర్యన్ (టెడ్డి బుడ్డి) స్కూల్ విద్యార్థులు వైజాగ్ సెకండ్ ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే, వికారాబాద్ నేషనల్ లెవెల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్న వారికి బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి పృథ్వీరాజ్ ముఖ్య అతిథిగా హాజరై, సన్మానించి, వారికి మెడల్స్, సర్టిఫికేట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “కఠినమైన సాధన, పట్టుదల, నిరంతర కృషితో ఏలాంటి లక్ష్యమైనా సాధించవచ్చు. కరాటే కేవలం ఆట మాత్రమే కాదు, ఇది మానసిక స్థైర్యాన్ని, క్రమశిక్షణను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే విధానమని అన్నారు. మీరు సాధించిన ఈ విజయాలు మరింత గొప్ప అవకాశాలకు బాటలు వేస్తాయని, మీలో ప్రతి ఒక్కరూ భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో ప్రదర్శన ఇచ్చే స్థాయికి ఎదగాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు వాసు, కరాటే మాస్టర్ లక్ష్మణ్, ఇన్చార్జి హాసీనా, యాదగిరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పవిత్ర మాసంలో అన్ని సౌకర్యాలు కల్పించాలి

- **జిల్లా కలెక్టర్‌కు తాజుద్దీన్ వినతి పత్రం**



**కరీంనగర్,ఫిబ్రవరి18(పీసీడబ్ల్యూ న్యూస్):** పవిత్ర మాసం రంజాన్ మార్చ్ 3 నుండి 30 రోజులు ఉపవాసం దీక్షలు ప్రారంభం సందర్భంగా ఈరోజు జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పమేల సత్పతి నీ కలసి మెమోరాండం ఇవ్వడం జరిగింది నగరం మరియూ జిల్లలోని నాలుగు మున్సిపల్ 15 మండలాలో మస్జీద్ లకు నీటి కరంట్ శానిటేషన్ పోలీస్ ల సౌకార్యం కల్పించాలని దుకాణాలు హెూటల్స్ చిన్న చిన్న వ్యాపారం చేసుకునేవారి కి రాత్రి 12 గంటల వరకు మినహీంపు ఇవ్వాలని మరియూ(20) ఉపవాస దీక్షల తర్వాత చివరి (10) దీక్షలప్పుడు రాత్రి వేళలో ప్రత్యేక నమాజులు ఉంటాయి అప్పుడు పోలీస్ రక్షణ కల్పించాలి కొన్ని దుష్ట శక్తులు మతాల మధ్య చిచ్చు పెట్టె అవకాశం ఉంటుంది కనుక జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ పక్షాన కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో నాయకులు లేయీఖ్ ఖాద్రి ఎండీ కలిమోద్దీన్, ఎండీ చాంద్, ముస్తాక్ అహ్మద్, గౌస్ బాయ్, సిరాజ్ భాయ్, ఆరిఫ్, ఇమ్రాన్, కీర్తి, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## జీ.ఓ. ప్రకారం వేతనాలు ఇవ్వాలి...

- **సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జే.ఏ.సి. నాయకులు.**



**గోదావరిఖని,ఫిబ్రవరి18(పీసీడబ్ల్యూ న్యూస్):** ఈరోజు గోదావరిఖని సీఐటీయూ కార్యాలయంలో జేఏసీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో సీఐటీయూ,టి.యూ. సీ.ఐ, ఐ.ఎఫ్.టి.యూ సంఘాల నాయకులు వేల్పుల కుమారస్వామి,తోకల రమేష్, ఈ.నరేష్ లు మాట్లాడుతూ రామగుండం రీజియన్ పరిధిలోని OCPలలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు గత 3 రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మెకు పూర్తిస్థాయిలో మద్దతు తెలుపుతున్నామని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. లాభాలు ధ్యేయంగా సింగరేణి మరియు ఓ.బి.ప్రైవేట్ కంపెనీల జయమానులు పనిచేస్తున్నారని అన్నారు. కార్మికులకు చట్టాలను అమలు చేయాల్సి ఉన్నప్పటికీ వాటిని తుంగలో తొక్కి కార్మికులను బానిసలుగా మార్చి పనులు చేయించుకుంటున్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ గెలిపిస్తే స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు హై పవర్ కమిటీ వేతనాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఆ హామీనీ ఇప్పుడు నిలబెట్టుకోవాలని అన్నారు. అంతే కాకుండా కనీస వేతనాలతో పాటు కనీస సౌకర్యాలు, రక్షణ పరికరాలు కూడా ఇవ్వడం లేదన్నారు.ఒక ప్రక్క కార్మికులు సమ్మె చేస్తుంటే మరో ప్రక్క ప్రైవేటు యాజమాన్యాలు పోలీసులను పెట్టీ క్యాంపు లో ఉన్న ఇతర రాష్ట్రాల కార్మికులతో పనులు చేయించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. నిన్నటి నుండి చర్చల పేరుతో అధికార పార్టీ మరియు సింగరేణి యాజమాన్యం కావాలని కాలయాపన చేస్తుందనీ అన్నారు. రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, మరియుజే.బి.సి.సి.ఐ. సభ్యులు జనక్ ప్రసాద్ గారు స్వయంగా చర్చల్లో ఉన్నారని అన్నారు. రెండవ రోజు చర్చలు కొనసాగుతున్నాయని ఈరోజైన జరుగుతున్న చర్చల్లో కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాడానికి ఒప్పందం చేసి కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు. లేని పక్షంలో అన్ని కార్మిక సంఘాలను,కార్మికులను కలుపుకుని పెద్దయెత్తున పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. నాయకులు నెర్వట్ల నర్సయ్య,రాజేశం పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కారుల పోస్టు కార్డుల ఉద్యమం



**బయ్యారం, ఫిబ్రవరి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి వెంటనే అమలు చేయాలని కోరుతూ మండల కేంద్రంలో పోస్టాఫీసు కార్యాలయంలో పోస్టు కార్డుల ఉద్యమం మంగళవారం చేపట్టారు.తెలంగాణ ఉద్యమకారుల రాష్ట అధ్యక్షులు చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు బయ్యారం మండల (టియుఎఫ్) తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఈనెల 18 నుండి తలపెట్టిన పోస్ట్ కార్డుల ఉద్యమంలో భాగంగా మండలం ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డ్ ల ద్వారా ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ మండల గౌరవ అధ్యక్షులు రెంటాల బుచ్చిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వన్నం రామారావ్, ఉపాధ్యక్షులు మీసాల వెంకటయ్య, కోశాధికారి కాసం ఉప్పల్ రెడ్డి, కార్యదర్శి భీమనపల్లి యాదగిరి, పాల్గొన్నారు.

# 850విద్యార్థుల భవిష్యత్‌కు బాసటగా నిలిస్తే గులాం అహ్మద్‌పై సోషల్ మీడియాలో విషప్రచారం

● గుండాగిరికి వ్యతిరేకంగా, బాధితులకు మద్దతుగా మాత్రమే గులాం అహ్మద్ అండగా నిలిచారు ● ఖాజా మిన్హాజోద్దీన్, అలీముల్లా ఖురేషి తమపై దౌర్జన్యం చేస్తేనే ఎంపీ అసదుద్దీన్ ఒవైసీనీ కలిశాం ● హుదా స్కూల్ ను మూసివేయించి నవాబ్ స్కూల్ బ్రాంచ్ ఏర్పాటుకు కుట్ర జరిగింది ● తప్పుడు పత్రాలని, బోగస్ అగ్రిమెంట్ అని అసత్య ప్రచారం చేశారు ● మెల్రోజ్ స్కూల్ బిల్డింగ్ యావత్తు ఆస్థికి అసలు వారసులం మేమే.. ● బ్రతికి ఉన్నప్పుడు బాగోగులు చూడనోళ్లు.. చనిపోయాక వారసులం అంటున్నారు ● అంత్యక్రియలు వదిలి ఆస్థి పత్రాలన్నీ మాయంచేశారు ● దివంగత అబ్దుల్ రజాఖ్ ను పక్కనబెట్టి కాకుండా బషీరోద్దీన్ పేరుతో ఫత్వా తెచ్చారు ● గులాం అహ్మద్ పై, హాఫీజ్ యూసుఫ్ పై, సాజిద్ ఖాన్ పై జరుగుతున్న విష ప్రచారాన్ని ఖండించండి ● ఆస్థి వారసుడు అబ్దుల్ ముఖీత్, హుదా స్కూల్ సెక్రటరీ ముజాహిద్ లతీఫ్ స్పష్టీకరణ...

**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని హూదా హైస్కూల్ పై దౌర్జనానికి దిగిన ఖాజా మినాహాజోద్దీన్, ఫసియుద్దీన్ నవాబ్, అలీముల్లా ఖురేషి, రజియుల్లా ఖురేషీల తీరు సరికాదని, విద్యా సంస్థను ఇబ్బందులు పెట్టొద్దని చెప్పిన అంశంపై, 850మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాసటగా నిలిచిన ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పై, సున్నీ మర్కజీ మిలాద్ కమీటీ అధ్యక్షుడు హాఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసుఫ్ పై, పనిగట్టుకుని మిన్హాజోద్దీన్, అలీముల్లా ఖురేషి, మరికొందరు సోషల్ మీడియాలో గత కొన్ని రోజులుగా అసత్యాలతో విష ప్రచారం చేస్తున్నారని, వీటిని కరీంనగర్ ప్రజలు నమ్మవద్దని, ఎంఐఎంను ఒడిస్తామని, రాజకీయ ప్రత్యర్థుల వలె మారి, అసభ్యకరంగా దిగజారదు వీడియోలను పోస్ట్ చేస్తున్నారని, వీరి తీరును సభ్య సమాజం ఖండించాలని హుధా స్కూల్ సెక్రటరీ అబ్దుల్ రబ్ ముజాహిద్ లతీఫ్ అబ్దుల్, స్కూల్ బిల్డింగ్ యావత్తు ఆస్థి అసలు యజమాని అబ్దుల్ రజాక్ అసలు వారసుడు అబ్దుల్ ముఖిత్ లు వెల్లడించారు. మంగళవారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ముజాహిద్ లతీఫ్ మాట్లాడుతూ..మిన్హాజుద్దీన్, ఖురేషీల గుండాగిరికి వ్యతిరేకంగా, బాధితులకు మద్దతుగా మాత్రమే గులాం అహ్మద్ వ్యవహరిం




చారని, ఇందులో అతడి స్వార్థం ఏమి లేదన్నారు. ఖాజా మినహాజోద్దీన్, అలీముల్లా ఖురేషి కి సంబంధించిన కుటుంబ సభ్యులు తమపై జులుం, దౌర్జన్యం చేసిన అంశంలో ఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీని తాము హైదరాబాద్ వెళ్లి కలవడం జరిగిందని, ఈఅంశంలో ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తమను పోలీసు డిజిపి వద్దకు తీసుకెళ్లి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారన్నారు. ఈనేపథ్యంలో కరీంనగర్ ఎంఐఎం పార్టీకి బాధ్యుడిగా ఉన్నటువంటి గులాం అహ్మద్ హుస్సేన్ ను హూధా స్కూల్ కు సంబంధించిన అంశంలో బాధితులకు మద్దతుగా ఉండమని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, ఓవైసీ ఆదేశాల మేరకు గులాం అహ్మద్ హుస్సేన్ తమకు సాయం చేశారని పేర్కొన్నారు. ఓవైసీ సాయంతో, గులాం అహ్మద్ హుస్సేన్ కృషితో తమ స్కూలు ఇబ్బందులు తొలగిపోయాయని, లేకుంటే 850 మంది విద్యార్థుల భవిష్యత్తు రోడ్డున పడేవారన్నారు. ఇది చూసి ఓర్వలేక ఖాజా మినహాజద్దీన్, అలీముల్లా ఖురేషి తో పాటు మరికొందరు కలిసి కుట్రతో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ (ఏఐ) ద్వారా గులాం అహ్మద్ హుస్సేన్ పై అతని స్నేహితుడైన హాఫీజ్ యూసఫ్ పై అసభ్యకరమైన వీడియోలను సోషల్ మీడియాలో అసత్యాలతో పోస్టులు చేసి విష ప్రచారానికి తెర లేపడం జరిగిందన్నారు. హుదా స్కూల్ ను మూసి వేయించి, నవాబ్ స్కూల్ రెండవ బ్రాంచ్ తెరిచేందుకు కుట్రలు జరిగాయని,ఈకుట్రలను తిప్పికొట్టిన గులాం అహ్మద్ పై విష ప్రచారం చేస్తున్నారన్నారు. తాము చేసుకున్న అగ్రిమెంట్ తప్పు అని, తప్పుడు పత్రాలతో బోగస్ అగ్రిమెంట్ చేసుకున్నామని, తమపై అసత్య ప్రచారాలు చేశారని దుయ్యబట్టారు. దివంగత అబ్దుల్ రజాఖ్ వారసుడైన అబ్దుల్ ముఖీత్ మాట్లాడుతూ యావత్తు ఆస్థికి అసలు వారసులం తామేనని, అబ్దుల్ రజాక్ తమ పెద్దనాన్న అని ఇతడికి సంతానం లేకుంటే బషీరుద్దీన్ అనే వ్యక్తిని పెంపకం తెచ్చుకున్నారని చెప్పారు. ఇస్లాంలో పెంపకందారులకు ఎలాంటి వాటా ఉండదన్నారు. బషీరుద్దీన్ కుమారుడు రియాజ్ అని, రియాజ్, ఇఫ్ఫత్ యాస్మిన్ దంపతులకు పిల్లలు లేకుంటే సమీర్ అనే వ్యక్తిని సాదుకున్నారని చెప్పారు. ఇఫత్ యాస్మిన్ బ్రతికి ఉన్నప్పుడు బాగోగులు చూడనటువంటి మినహాజోద్దీన్, అలీముల్లా ఖురేషి లకు సంబంధించిన ఇరు కుటుంబాలు, చనిపోయాక ఆస్తి కోసం వచ్చి దౌర్జన్యం చేస్తున్నారని చెప్పారు. తాము కూడా వారసత్వం కోసం కోర్టులో దావా వేశామన్నారు. అంత్యక్రియలు వదిలిపెట్టి ఆస్తి పత్రాలు అన్ని మాయం చేసి దివంగత అబ్దుల్ రజాక్ అసలు యజమానిని పక్కనపెట్టి బషీరుద్దీన్ పేరుతో ఇస్లామిక్ ఫత్వా తెచ్చారని ఆరోపించారు. ఇట్టి యావత్తు ఆస్తికి అబ్దుల్ రజాక్ సోదరుని కుమారులమైన మేమే వారసులమని చెప్పారు. హూదా స్కూల్ ఈబిల్డింగ్లో నడిస్తే తమకు అభ్యంతరం లేదని, కోర్టు ద్వారా తాము వారసులమనే ఆర్డర్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో హుధా స్కూల్ అధ్యక్షుడు అహ్మద్ అబ్దుల్ అజీమ్, స్కూల్ వైస్ ఛైర్మన్ ఖాలీద్ లతీఫ్, అబ్దుల్ రజాఖ్ సోదరుడి కుమారులు ఎంఏ లతిప్, షెహబాజ్ మొయిజ్, హాబీబ్ శానావాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులంతా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి పట్టం కట్టాల్సిందే...

● బీసీల అభ్యున్నతి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం.. ● పులి ఆంజనేయులు గౌడ్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్..

**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పట్ట బద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డికి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని పులి ఆంజనేయులు గౌడ్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ అన్నారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ యువతీ యువకులను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా పాటిస్తూ గడిచిన సంవత్సర కాలంలోనే కనీవిని ఎరుగని రీతిలో 56 వేల ప్రభుత్వ ఉద్యోగ కొలువులను ఇచ్చి మాట నిలబెట్టుకున్నది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి కనీసం ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించినటువంటి దద్దమ్మ




ప్రభుత్వం దానికి తోడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి పది సంవత్సరాలు కాలం వెళ్లదీసి మరోసారి రెండు పార్టీలు ఒక్కటై కాంగ్రెస్ పార్టీని ఓడించడం కోసం కుట్రలు కుతంత్రాలు చేస్తుంది దీనికి నిదర్శనమే టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఖరారు చేయకపోవడం అనేది స్పష్టం... ఈరోజు పట్టభద్రుల ఎమ్మెల్సీ కోసం బిఆర్ఎస్ మరియు బిజెపి ఒక్కటై చీకటి ఒప్పందాన్ని కుదుర్చుకొని తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలకు పూనుకుంటుంది తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాబోయే పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఊట్కూరి నరేందర్ రెడ్డిని గెలిపిస్తే మరింత ఉత్సాహంతో నిరుద్యోగ యువతీ యువకులకు చేయూతనందిస్తుంది కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే బీసీ కులగణన చేపట్టి దేశంలోనే చారిత్రక నిర్ణయాన్ని లిఖించింది.. రాబోయే రోజుల్లో బీసీలకు చట్టసభలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో మేమెంతో మాకంత అనే నినాదాన్ని రాహుల్ గాంధీ పిలుపుమేరకు రేవంత్ రెడ్డి గారు మరియు బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ముందుకెళ్తుందని కాబట్టి బిజెపి బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు పట్టించుకోకుండా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పురం రాజేశం, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి రామిడి తిరుపతి రెడ్డి, నూనె గోపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ బీసీ అధికార ప్రతినిధి పోతుగంటి శ్రీనివాస్, పెద్ది శ్రీనివాస్, నాయకులు కొలగాని అనీల్, తదితరులు పాల్గొన్నారు.

# అనుబోస్ ఇంజనీరింగ్ మహిళా కళాశాలకు అటానమస్ గుర్తింపు

● అనుబోస్ కళాశాల చైర్మన్ భరత్ కృష్ణ




**కొత్తగూడెం జిల్లా ,ఫిబ్రవరి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** కొత్తగూడెం జిల్లా (పాల్వంచ),అనుబోస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలకు యూనివర్సిటీ గ్రాండ్స్ కమిషన్ జేఎన్టీయూల ద్వారా ప్రతిష్టాత్మకమైన స్వయం ప్రతిపత్తి గుర్తింపు లభించిందని తద్వారా తమ బాధ్యత మరింత పెరిగిందని అనుబోస్ కళాశాల చైర్మన్ భరత్ కృష్ణ అన్నారు కళాశాలకు స్వయం ప్రతిపత్తి గుర్తింపు లభించిన సందర్భంగా సోమవారం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమర్థత ఆధునిక మౌలిక వసతులు అనుభవం కలిగిన అధ్యాపకుల కృషి ద్వారానే ఈ ఘనత సాధించామని సుమారు ఐదేళ్లపాటు ఈ హోదా ఉంటుందని మేకింగ్ ఇండియా నినాదంతో తమ కళాశాల ద్వారా సరికొత్త ఉత్పాదనలు తయారు చేసే స్థాయికి విద్యార్థులను సిద్ధం చేసేందుకు కృషి చేస్తామన్నారు, స్వయం ప్రతిపత్తి ద్వారా సాంకేతిక మార్పులకు అనుగుణంగా పాఠ్యాంశాలను కోర్సులను మార్చుకునే అవకాశం ఉంటుందని అన్నారు. జిల్లాలోనే మొట్టమొదటి స్వయం ప్రతిపత్తి కళాశాలగా గుర్తింపు పొందడం ఆనందంగా ఉందని సహకరించిన అందరికీ కృతజ్ఞతలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ డాక్టర్ అవని ప్రిన్సిపాల్ డాక్టర్ రవి,వైస్ ప్రిన్సిపాల్ వెంకన్న, అకాడమిక్ డైరెక్టర్ సుబ్బారావు వివిధ విభాగాల అధిపతులు సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కల్చరల్ ఫెస్ట్

**భీమారం,ఫిబ్రవరి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎర్రగట్టు గుట్ట వద్ద గల శ్రీ చైతన్య మహిళా డిగ్రీ కళాశాల కల్చరల్ ఫెస్ట్ 2025 మంగళవారం హనమకొండ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కె. సదానందం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతూ పాటు అన్ని రంగాల్లో రాణించాలని, తమ లక్ష్యాలు చేరుకునే వరకు ఇష్టంతో కష్టపడి చదువుకోవాలని, మహిళలకు అన్ని రంగాల్లో మంచి అవకాశాలు ప్రస్తుత కాలంలో ఉన్నాయని, వాటిని సద్వినియం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకుంటున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ వెంకట్ కుమార్, ప్రిన్సిపల్ రాజు, డైరెక్టర్స్ శివ, తిరుపతి, అధ్యాపకులు రాజేంద్రప్రసాద్, సంపత్, జమాల్, కృష్ణ, రమేష్ నాగరాజు, ప్రకాష్ రెడ్డి, రాకేష్, లింగారెడ్డి, మౌనిక, అనిత, నవీన్, తదితరులు పాల్గొన్నారు.




## కరీంనగర్ బ్యాంక్ కాలనీకు చెందిన చిన్నారి అద్భుత ప్రతిభ...

- మ్యాథమెటిక్స్ స్క్వేర్స్ క్యూబ్స్‌లో వరల్డ్ రికార్డ్.



**కరీంనగర్,ఫిబ్రవరి18(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ కు చెందిన 12 ఏళ్ళ చిన్నారి మనీష్ జ్ఞాపకశక్తిలో అద్భుత ప్రతిభ కనబరిచింది. మ్యాథమెటిక్స్ స్క్వేర్స్ క్యూబ్స్ విభాగంలో జీనియస్ వరల్డ్ రికార్డు సాధించారు. కరీంనగర్ లోని ప్రెస్ భవన్ లో జీనియస్ వరల్డ్ రికార్డ్ సాధించిన సందర్భంగా ఉపాధ్యాయులతో పాటు పలువురు అభినందించారు. రికార్డు సాధించడానికి సహకరించిన ట్యూషన్ సార్ వేణు కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు చిన్నారి. జీవితంలో మరెన్నో ప్రపంచ రికార్డులు సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు మనీష్ తెలిపారు.

## టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిని సన్మానించిన టేకుమట్ల మండల బిఆర్ఎస్ నేతలు



**టేకుమట్ల ఫిబ్రవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా టీచర్ ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా టేకుమట్ల మండలంలోని కేజీ వి బి టేకుమట్ల పాఠశాల యందు వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ ప్రచారం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో టేకుమట్ల మండలంలోని నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పాల్గొని ఎమ్మెల్సీ అభ్యర్థి సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ ను ఘనంగా సన్మానించి తనకు మద్దతు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక బిఆర్ఎస్ నేతలు మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్, చిట్యాల మాజీజెడ్పిటిసి గొర్రె సాగర్, వైస్ ఎంపీ పీ పోతన వేన ఐలయ్య మాజీ ఎంపీటీసీ ఆది రఘు, మాజీ సర్పంచులు ఉద్దమారి మహేష్, బిలకంటి ఉమేందర్రావు, రాజేందర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు

## ప్రణాళిక బద్ధంగా పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధం కావాలి

- జిల్లా విద్యాధికారి ముద్దమల్ల రాజేందర్



**చిట్యాల, ఫిబ్రవరి 18 (పిసి డబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి ముద్దమల్ల రాజేందర్ సందర్శించారు ఈ సందర్భంగా పాఠశాలలోని వివిధ రకాల రికార్డులను పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ. పదవ తరగతి విద్యార్థులు కష్టపడి ప్రణాళిక బద్ధంగా చదివి విద్యార్థులందరూ అత్యుత్తమ మార్కులతో పాస్ కావాలని విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపారు సెక్టోరియల్ ఆఫీసర్ రాజగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులను వివిధ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి విద్యార్థుల నుండి జవాబులను తెలుసుకున్నారు విద్యార్థులలో విద్యా ప్రమాణాలు సంతృప్తికరంగా ఉన్నాయని ఆనందాన్ని వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి పాఠశాల స్టాఫ్ సెక్రటరీ కూచనపల్లి శ్రీనివాస్ బొమ్మ రాజమౌళి నీలిమ రెడ్డి సుజాత విజయలక్ష్మి కల్పన ఉస్మానాలి మౌనిక పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సూధం సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు



## డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన టౌన్ సీఐ రమణమూర్తి



**నర్సంపేట, ఫిబ్రవరి 18,(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్ నెక్కొండ రోడ్ ప్రధాన కూడలి వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి ముగ్గురిపై కేసులను నమోదు చేసిన సీఐ రమణమూర్తి మాట్లాడుతూ సిపి మరియు ఏసిపి ఆదేశాల మేరకు రాత్రి వేళలో మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు ఏర్పడతాయని వాహనదారులు రక్షించడమే మా బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవికుమార్ సిబ్బంది రాజు, సునీల్ ,కుమార్ తదితరులు పాల్గొన్నారు

# సైనిక పాఠశాల విద్యార్థి మిస్సింగ్

### - ఎస్ఐ రఘుపతి



**ఖానాపూరం, ఫిబ్రవరి 18,(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని అశోక్ నగర్ గ్రామంలో సైనిక్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న వజ్జ సాయి వర్ధన్ వయస్సు 17, హాస్టల్లో విద్యార్థుల మధ్య గొడవతో మనస్తాపానికి చెందిన సాయి వర్ధన్ కళాశాలలో చెప్పకుండా వెల్లినట్టు సమాచారం తల్లిదండ్రులు సమాచారం మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ రఘుపతి తెలిపారు.

# డిజిటల్ క్రాప్ సర్వేను సందర్శన

### - వ్యవసాయ సహాయ సంచాలకులు కేతిడి దామోదర్ రెడ్డి





**ఖానాపూరం, ఫిబ్రవరి 18 (పీసీ డబ్ల్యూ న్యూస్):** నర్సంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు కేతిడి దామోదర్ రెడ్డి ఖానాపూర్ మండలంలో గత నెలరోజులుగా, వ్యవసాయ విస్తరణ అధికారులు చేపడుతున్నటువంటి డిజిటల్ క్రాప్ సర్వే ను మనుబోతుల గడ్డ గ్రామంలో సందర్శించి, పరిశీలించారు. ఈ యాసంగిలో పంటలు వేసినటువంటి, ప్రతి ఎకరాను, యాప్ లో ఫోటో తీయాలని సూచించినారు. ఇట్టి ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భోగ శ్రీనివాస్, ఖానాపూర్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ఆశాదీప్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించిన ఎస్ఐ

**జగిత్యాల,ఫిబ్రవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల పట్టణంలోని టవర్ సర్కిల్ వద్ద మంగళవారం ట్రాఫిక్ సమస్యలను ఎస్ఐ మల్లేశం తన సిబ్బందితో కలిసి తొలగించారు. ఎదుకాణాల ఎదుట పెట్టిన ఎంక్లోజర్లు వెంటనే తీయాలని ఆదేశించారు. వాహన పార్కింగ్ ట్రాఫిక్ ఇబ్బందులు కలిగించవద్దని దుకాణ యజమానులకు సూచించారు. రోడ్డుపై కూరగాయల పెట్టి అమ్ముతున్న దుకాణాలు తొలగించారు.




# న్యాయం జరుగకపోతే ...మా ఇద్దరికీ చావే శరణ్యం..
















### ● చిట్ ఫండ్ మోసానికి గురైన ప్రభుత్వ ఉద్యోగులు ● చిట్ ఫండ్ నుండి డబ్బులు తిరిగి ఇవ్వక పోగా...! ● పోలీస్ బాస్‌లతో దంఖీలు..

**బయ్యారం, ఫిబ్రవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** నమ్మించి,ఆర్థిక మోసాలు చేయడం నిత్యం పరిపాటి గా మారింది. చిట్ ఫండ్ పేరుతో ప్రభుత్వ ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వారిని చిట్ డబ్బులు కట్టించుకొని, అవసరానికి చిట్టి పాట పాడినా.. చిట్ ఫండ్ నిర్వాహకులు షూరిటీల జమానత్ పేరుతో ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగుల బ్లాంక్ చెక్కులను తీసుకొని బ్లాక్ మెయిల్ కు పాల్పడుతూ, ఉండటంతో బాదితులు పోలీస్ స్టేషన్ల మెట్లు ఎక్కవలసిన దుస్థితి ఏర్పడింది. న్యాయం చేయాల్సిన పోలీసు అధికారులు మోసాలకు పాల్పడుతున్న చిట్స్ యజమానులకు పోలీస్ బాస్ లు వత్తాసు పలుకుతున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే బయ్యారం మండలానికి చెందిన దాసరి వెంకటప్పయ్య, జనార్ధన్ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సాయి పూజిత చిట్ ఫండ్ కంపెనీలో రెండు చిట్టీ లు వేశారు.బయ్యారం మండలం గంధంపల్లికి చెందిన సాయి పూజిత చిట్ కు చెందిన రేపల్లె నరేష్ కుమార్ మాయ మాటలతో బాదితులు 2021 అక్టోబర్ మాసంలో ఐదు లక్షల చిట్టిని నెలకు పదివేల చొప్పున 2023 అక్టోబర్ వరకు 25 నెలలు కట్టి,చిట్టీ పాట 3,31000 రూపాయలు పాడిన అనంతరం బాదితుల నుండి చిట్టీ పాట షూరిటి ఉద్యోగులు,అశోక్, ఆంజనేయులు,కొత్తగూడెం కానిస్టేబుల్,శాలరీ స్లే సిప్ లు, ఆదార్,పాన్,ఎంప్లాయిస్ ఐడి జిరాక్సు ,షూరిటి ఫాం లు, బాదితులు వెంకటప్పయ్య , జనార్ధన్ ఉద్యోగులు తండ్రి కొడుకుల నుండి బ్లాంక్ చెక్కులు తీసుకొని, తండ్రి, కొడుకుల ఇద్దరి చిట్టీ డబ్బులు నేటికీ ఇవ్వకుండా వాయిదాల పెడుతూ, బయట పెద్ద మనుషుల సమక్షంలో జనవరి10,వరకు చిట్టి పాట డబ్బులు ఇచ్చే వరకు, నరేష్ కుమార్ తమ వాహనం కారు బాండ్ పేపరు రాసి జనవరి 15న చిట్టీ బాదితులకు ఇచ్చి వెళ్లినట్లు తెలిపారు.

### చిట్టీ డబ్బులు ఇవ్వకుండా పోలీస్ అధికారులతో బెదిరింపులు..

దాసరి వెంకటప్పయ్య ,దాసరి జనార్ధన్ కు చిట్టీ డబ్బులు ఇవ్వకుండా,చిట్ ఫండ్ యజమాని పోలీసు అధికారులతో కలిసి చిట్టీ డబ్బులు కట్టిన బాదితుల ఇంటి వద్దకు అర్ధ రాత్రి పోలీసులు వెల్లి భయ భ్రాంతులు చేయడం ఏమిటని ఆవేదనతో తెలిపారు.నెల నెల జీతంలో కొంత బాగం కుటుంబ అవసరాల దృష్ట్యా సాయి పూజిత చిట్ ఫండ్ కు డబ్బులు కట్టి తిరిగి రాక సతమవుతున్న తరుణంలో, పోలీసుల వేదింపులు వారం రోజుల నుండి ఎక్కువయ్యాయని, ఇతని చిట్ ఫండ్ కంపెనీ ద్వారా అనేక మంది మోసపోయినట్లు ఆలస్యంగా గ్రహించామని, దాసరి వెంకటప్పయ్య, జనార్ధన్ ఆరోపించారు.తోటి ప్రభుత్వ ఉద్యోగి అని చూడకుండా పోలీసుల వేధింపులతో మా నాన్న ఆనారోగ్యంతో బాధ పడుతున్న తరుణంలో వేధింపులతో సూసైడ్ చేసుకునే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. మా కుటుంబంలో ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులు కావడంతో మమ్ములను ఉద్యోగం చేసుకోనివ్వకుండా పోలీసుల ద్వారా కేసులు పాలు చెసి మీ జాబ్ లు ఊడ పీకిస్తానని భయ భ్రాంతులు గురి చేస్తున్నట్లు తెలిపారు.మహబూబాబాద్ జిల్లా లో చిట్ ఫండ్ లో పేరుతో ప్రభుత్వ ఉద్యోగులను మోస పూరితంగా గురి అయిన వారిని గుర్తించి జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని, లేకపోతే మాకు చావే శరణ్యమని తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేస్తామని తెలిపారు.

# కాలం చెల్లిన మందులతో గర్భిణీల రోధనలు..






### ● ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న శ్రీలక్ష్మి హాస్పిటల్ యాజమాన్యం.. ● అవసరం లేకున్నా అనేక రకాల టెస్టులు... ● జర్నలిస్టుల సమాచారం మేరకు ఆరోగ్య శాఖ తనిఖీ..

**బయ్యారం, ఫిబ్రవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):**కాలం చెల్లిన మందులు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ సొమ్ము చేసుకుంటున్న ఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శ్రీ లక్ష్మి నర్సింగ్ హెరీమ్ హాస్పిటల్ లో ఉంది. వైద్యం నిమిత్తం ఆస్పత్రికి వచ్చిన ఓ గర్భిణీ స్త్రీ కి కాలం చెల్లిన మందులు అందించాడు వైద్యుడు,అంతే కాకుండా. కాలం చెల్లిన మందులు వాడిన గర్భిణీకి నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తూ వారిని భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం చేశాడు. అంతే కాకుండా తన ఆసుపత్రికి వచ్చే రోగులకు అడ్డగోలుగా స్కానింగ్లు చేస్తూ అవసరం లేకున్నా రక్త మూత్ర పరీక్షలు చేపిస్తూ రెండు చేతుల దండుకుంటున్నాడన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అనుభవం లేని డాక్టర్లతో వైద్యం చేయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేరట. నగరంలో ఆకర్షణీయమైన ప్రకటనలు ఇస్తూ రోగులను ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్ల మధ్య వర్తిత్వంతో రప్పించుకుంటూ వారికి కమిషన్లు ఇస్తూ రోగులను నిలువు దోపిడీ చేస్తున్నట్లు పలువురు ఆరోపనలు ఉన్నాయి. మరోవైపు పైసలు పోయిన ప్రాణాలు నిలుపుకోలేక పోతున్నామని పలువురు శ్రీ లక్ష్మి హాస్పిటల్ బాధితులు పిసిడబ్ల్యూ ప్రతినిధికి తమ గోడును వెళ్ళబోసుకున్నారు. సరైన వసతులు, వైద్య పరికరాలు ఆరోగ్యశాఖ నిబంధనల ప్రకారం అనుమతులు లేనప్పటికీ వైద్య వ్యాపారం మాత్రం మూడు పువ్వులు ఆరు కాయలు అన్నట్లు కొనసాగిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు సమాచారం. కమర్షియల్ గా వైద్య వ్యాపారం నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నప్పటికీ అధికారులు ఎందుకు చర్యలకు సిద్ధపడటం లేరో వారికే తెలియాలి మరి.ఇదిలా ఉంటే మరోవైపు జిల్లాలో డ్రగ్ ఇన్స్పెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై స్థానికులు మండి పడుతున్నారు. ఈ విషయమై జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ద్వారా ఈ సమాచారాన్ని డీఎంహెచ్వో అలాగే డ్రగ్ ఇన్స్పెక్టర్ ని ప్రతినిధి వివరణ కోరగా డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉమారాణి స్పందిస్తూ గర్భిణీ వేసుకున్న టాబ్లెట్ విషయంలో పెద్దగా ప్రమాదం లేదు అన్నట్లు నిర్లక్ష్యంగా బదులిచ్చారు.



### తనిఖీ చేసిన డి.ఎం.హెచ్.ఓ: డాక్టర్ జి.మురళీధర్

సమాచారం తెలుసుకున్న డిఎంహెచ్వో డాక్టర్ జి. మురళిధర్ మరియు ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్ ఆధ్వర్యంలో హాస్పటల్ ను తనిఖీ చేశారు. రేపు నోటీసులు ఆసుపత్రికి ఇస్తామని తెలిపారు.ఈ సందర్భంగా లక్ష్మీ నర్సింగ్ హెూమ్ లో వైద్యుడు డాక్టర్ ఇంద్రసేనారెడ్డి అంధించే సేవలకు సంబంధించి తీసుకునే రుసుముల పట్టికను అందరికీ తెలిసే విదముగా తెలుగులో రుసుముల వివరాలు తెలియపరచాలని అన్నారు. ప్రతి ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లు, యాజమాన్యాలు విధిగా దరల పట్టికను ప్రదర్శించాలని, సిబ్బంది కి సంభందిచిన ధ్రువీకరణ పత్రాలను విధిగా తనిఖీ అధికారులకు చూపించాలని, నర్సింగ్ హెూమ్ లో పనిచేసే సిబ్బంది హాజరు పట్టికలో హెూదాను రాయాలని, వారి యొక్క క్వాలిఫైడ్ సర్టిఫికెట్స్‌ను ఆసుపత్రి సిబ్బంది వివరాలను మారినట్లయితే, జిల్లా కార్యాలయానికి క్వాలిఫైడ్ జిరాక్స్ కాపీలను పంపించాలని, ఆసుపత్రి రికార్డు ల నిర్వహణ తనిఖీ చేయడం జరిగింది. జనన ధ్రువీకరణ పత్రాలు పుట్టిన వెంటనే ఇవ్వాలని, హాస్పిటలకు వచ్చే రోగులకు మర్యాదగా మాట్లాడాలని,స్కానింగ్ సెంటర్లలలో లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి పొందిన రేడియాలజిస్టులు లేదా గైనకాలజిస్టు మాత్రమే గర్భవతులకు స్కానింగ్ చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత ఆడ మగ అని తెలుపుట చట్టరీత్యా నేరమని పేర్కొంటూ అన్ని స్కానింగ్ సెంటర్లలో,స్కానింగ్ చేసే గదిలో మరియు ఫామ్ -F ఏ రోజువి ఆ రోజే ఆన్లైన్ చేయాలని, ఆన్లైన్ చేసిన అన్ని ఫారం-Fలు అన్నీ ప్రతినెల 5వ తారీఖు లోపు జిల్లా వైద్యఆరోగ్య శాఖా కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు.

# అతి త్వరలోనే నీళ్లు వస్తాయి

- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్
- రైతు కష్టాలు తెలిసిన నాయకుడు గండ్ర సత్యనారాయణ రావు



**టేకుమట్ల ఫిబ్రవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** రైతుల పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంవిచ్చలవిడిగా ఇసుక క్వారీలు ఇచ్చి ఈ ప్రాంతాన్నిగా ఎడారిగా మార్చే ప్రయత్నం చేసింది విఆర్ఎస్వెంకట్రావుపల్లి(బి).కాల్వపల్లిలో ఇసుక క్వారీల కాంట్రాక్టర్లతో కుమ్మక్కై వేల లారీలు ఇసుక ఈ ప్రాంతం నుంచి తరలించింది నువ్వు కాదా రమణారెడ్డిరైస్ మిల్లర్లతో కుమ్మక్కై క్వింటలకు 10 కిలోలు కటింగ్ పేరుతో రైతులు రక్తం తాగింది నువ్వు కాదా రమణారెడ్డిమతి పోయి తిరుగుతూ తప్పుడు ఆరోపణలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్. టేకుమట్ల పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్. చలివాగులోకి నీటిని విడుదల చేసేందుకు భూపాల్ పెల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక దృష్టి సారించి,మన పైన ఉన్న నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో,ఇరిగేషన్ మినిస్టర్ తో మాట్లాడి సాగునీరు తెప్పిస్తున్న విషయం తెలుసుకున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కొంతమంది బిఆర్ఎస్ నాయకులతో వాగు వద్దకు వెళ్లి మొసలి కన్నీరు కార్చడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. మంగళవారం టేకుమట్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, సోమవారం చలివాగులోని చెక్ డ్యాం వద్ద కు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వెళ్లి రైతులపై లేని ప్రేమను చూపించడం విడ్డూరంగా ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని, బిఆర్ఎస్ ప్రభుత్వం పెంచి పోషించిన దళారీ వ్యవస్థను రద్దు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఫలితంగా కోతలు లేకుండా పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేసి రైతు నష్టపోకుండా చూసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేయడంతో పాటు,ప్రభుత్వ ఖజానా నుంచి టిఆర్ఎస్ బడా నాయకులు గుట్టలకు,వ్యాపార కార్యాలయాలకు తీసుకున్న రైతుబంధు డబ్బులు నిజమైన రైతులకు చెందేలా ప్రణాళికల రూపొందించి మూడు ఎకరాల లోపు రైతులకు రైతు భరోసా డబ్బులు వేయడం జరిగిందన్నారు త్వరలోనే మిగతా రైతులకు వేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.ప్రభుత్వ ఖజానా అంతా కొల్లగొట్టి, అప్పులకు అప్పు చేసి.బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కాంగ్రెస్ ప్రభుత్వం కడుతుందని గుర్తు చేశారు.అయినా ఇచ్చిన హామీలను నిజమైన లబ్ధిదారులకే అందేలా ఎలాంటి అవకతవకలు లేకుండా అమలు చేసేందుకే కాస్త జాప్యం జరుగుతుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తుందని,అధికారం కోల్పోయే ఆందోళనలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు అబద్ధాలు మాట్లాడే ముందు,ప్రస్తుత పరిస్థితికి కారకులు ఎవరో ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. లక్షల కోట్ల ప్రభుత్వ సొమ్మును కొల్లగొట్టి నాణ్యత లోపాలతో వానలకు కొట్టుకపోయేలా, కూలిపోయే విధంగా ప్రాజెక్టులు కట్టి గొప్పలు చెప్పుకుంటే ఏమి లాభం.కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిన దశాబ్దాల ప్రాజెక్టులు చెక్కుచెదరకుండా రైతులకు ఉపయోగపడుతుంది. ప్రస్తుత మా ప్రాజెక్టుల నీళ్లే రైతులకు ఉపయోగపడుతుందని లేనిపోని విమర్శలు చేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని బదనాం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్.జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బండ శ్రీకాంత్.మండల ఉపాధ్యక్షుడు మాథం మండల ప్రధాన కార్యదర్శి బండి రవీందర్.మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్.బ్లాక్ ప్రధాన కార్యదర్శి బొల్లికొండ రాజయ్య, ఏ ఎం సి డైరెక్టర్ కనుమరుగుల సంపత్.మండలనాయకులు తోట గట్టయ్య. పొల్దసరి రాజేశం.సంగి రవి.బిక్కినేని సంపత్.వంగ నరేష్,కోరె చందు టేకుమట్ల టౌన్ అధ్యక్షుడు పెరుమా%శీ%ద్ల క్రాంతి.గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లపల్లి వెంకటేశ్వర్లు.అల్లం ఓదెలు.గజ్జి రమేష్.పంజాల రవి.యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వైనల యశ్వంత్.యూత్ మండల అధ్యక్షుడు కోల్గూరి అనిల్.నాయకులు పండుగ అనిల్.తదితరులు పాల్గొన్నారు.

# తునికాకు టెండర్ల ప్రక్రియను ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలి

- ప్రూనింగ్ పనులు వెంటనే ప్రారంభించాలి
- అల్వాల వీరయ్య, భూక్యా హరి నాయక్ డిమాండ్



**మహబూబాబాద్, ఫిబ్రవరి 18 (పిసిడబ్ల్యు న్యూస్):** తునికాకు టెండర్ల ప్రక్రియను, ప్రూనింగు పనులు వెంటనే ప్రారంభించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా హరినాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 18న మంగళవారం రోజు వివిధ డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని డిఎఫ్ఓ సూపర్డెంట్ కు సంఘాల ప్రతినిధి బృందం అందజేశారు అనంతరం వీరయ్య హరి నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో బయ్యారం, గార్ల ,పెద గూడూరు, కొత్తగూడ, గంగారం ఏజెన్సీ ప్రాంతాలతో పాటు మహబూబాదు రూరల్, కేసముద్రం, నెల్లికుదురు మండలాలలో గిరిజనులు ఇతర సామాజిక తరువుతలకు చెందిన నిరుపేదలు తునికాకు సేకరణ రెండో పంటగా వేసవిలో ఉపాధి కల్పిస్తుంది. అటువంటి తునికాకు సేకరణ ప్రక్రియను ప్రారంభించడంలో రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తుందనీ ఇప్పటికే తునికి ఆకు టెండర్లు పూర్తిచేసి ప్రూనింగు పనులు ప్రారంభించ వలసి ఉండగా నేటికీ టెండర్లు పిలవక పోవడం దారుణం అన్నారు .రాష్ట్ర అటవీ శాఖ మంత్రికి రాష్ట్ర అధికారులకు ఇప్పటికీ వినతి పత్రాలు సమర్పించినప్పటికీ టెండర్ల ప్రక్రియను ప్రారంభించక పోవడం సరైంది కాదన్నారు. ప్రక్రియను ప్రారంభించి గిరిజనులను ఇతర సామాజిక పేదలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తునికాకు సేకరణ పేదలను సమీకరించి ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు భానోత్ వెంకన్న ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు లింగోజు బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులందరికీ వ్యక్తిగత ప్రమాద భీమా తప్పనిసరి

- జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా పత్రాలు అందజేత
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- టీఎస్ జేయూ పెద్దపల్లి జిల్లా నూతన కమిటీ ఎన్నిక....





**మంథని ఫిబ్రవరి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** జర్నలిస్టులందరికీ వ్యక్తిగత ప్రమాద భీమా తప్పనిసరి అని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. టీ.ఎస్.జే.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి టీఎస్ జేయు యూనియన్ సభ్యులందరికీ 5 లక్షల ఉచిత ప్రమాద బీమా పాలసీ పత్రాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ..నిత్యం విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారు. ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. టీఎస్ జెయు ఆధ్వర్యంలో జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించడం నిజంగా అభినందించదగ్గ విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, సహాయ కార్యదర్శి రావుల నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆవునూరి సంపత్ లతో పాటు జిల్లా నూతన కమిటీ బాధ్యులు పాల్గొన్నారు. అంతకుముందు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీ ఎస్ జే యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని రాష్ట్ర జాయింట్ సెక్రటరీ లు రావుల నరేష్, ఆవునూరి సంపత్ ల ఆధ్వర్యంలో పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులుగా బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్ ,ప్రధాన కార్యదర్శిగా కారెంగుల సురేష్, కోశాధికారిగా ఇజ్జగిరి వెంకటేష్, ఉపాధ్యక్షులుగా కొయ్యల రాజమల్లు, పరకాల లక్ష్మీనారాయణ గౌడ్, సహాయ కార్యదర్శులుగా తోట సతీష్, దాసరి వెంకట్, కన్నూరి హరీష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా కండె రవీందర్, కలువల రవికుమార్, ఈసీ మెంబర్లుగా తాంబూరి తిరుమలేష్ , కె రాజేందర్, సంకే రాజు, కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు.

# ఈటెల రాజేందర్ ముందే బిజెపిలో అసమ్మతి గలం

- రాష్ట్రంలో తరహాలో జిల్లా బిజెపిలో కూడా వర్గబేధాలు వచ్చాయా?
- కొత్త అధ్యక్షుడి ప్రమాణ స్వీకారంలో పాత అధ్యక్షుడికి పిలుపు లేదా?



**మహబూబాబాద్, ఫిబ్రవరి (పిసిడబ్ల్యూ న్యూస్):** మానుకోట జిల్లా బిజెపి నూతన అధ్యక్షులుగా వల్లపు వెంకటేశ్వర్లు మంగళ వారం జిల్లా పార్టీ కార్యాల యంలో పదవీ బాధ్యత స్వీకరానికి బిజెపి అగ్రనేత మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ హాజరయ్యారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నల్లాని పాపారావుతో పాటు వివిధ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పాపారావు ఈటెల రాజేందర్ తో పాటు, జిల్లా కొత్త అధ్యక్షులు వెంకటేశ్వర్లు ను శాలువాలతో సన్మానించారు. **మాజి అద్యక్షుడికి సమాచారం ఇవ్వని పార్టీ నాయకులు :** మాజి జిల్లా అధ్యక్షుడు యలమంచలి వెంకటేశ్వరరావు కు మంగళవారం జిల్లా బిజెపి కార్యాలయంలో నూతన అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం నకు జిల్లా నాయకులు ఆహ్వానం అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ లో మా అవసరం లేదా..కావాలనే పిలువ లేదా అన్నది తెలియాల్సి ఉంది.దీనిని బట్టి మహబూబాబాద్ జిల్లా బిజెపి పార్టీలో రెండు వర్గాలుగా విడి పోయి పని చేస్తున్నట్లు పలువురి ద్వారా సమాచారం అందుతుంది.ఇలానే పార్టీ వర్గాలు గా విడిపోయి ఎవరికి వారుగా పని చేస్తే ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలువడం అంత సులువైన పని కాదని పలువురు సీనియర్ బిజెపి నాయకులు జిల్లాలో చర్చించుకుంటున్నారు.

# ఘనంగా శ్రీ శ్రీనివాస ఆంజనేయ భవాని శంకర దేవాలయ శ్రీ శ్రీనివాసుని కళ్యాణ శోభాయాత్ర

**జగిత్యాల,ఫిబ్రవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల పట్టణములోని శ్రీ శ్రీనివాస్ ఆంజనేయ భవానిశంకర ఆలయ 65 వ వార్షికోత్సవం పురస్కరించుకొని మంగళవారం ఆలయంలో ఉదయం నవగ్రహ సహిత లక్ష్మీ గణపతి, శ్రీ లక్ష్మీ శ్రీ వెంకటేశ్వర హోమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వచనం చేశారు. ఇదిలా ఉండగా సాయంత్రం పట్టణ వీధుల్లో శ్రీ శ్రీనివాసుని కళ్యాణ శోభాయాత్ర నిర్వహించారు. పద్మావతి అలివేలు మంగ సమేతంగా స్వామివారు గరుడవాహనుడై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మహిళలు విశేష సంఖ్యలో శోభాయాత్రలో పాల్గొని కోలాటాలు వేస్తూ మంగళహారతులతో స్వామివారికి శోభాయాత్రలో స్వాగతం పలికారు. పట్టణ వీధులన్నీ స్వామివారి నామస్మరణతో మారుమోగాయి.



# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**హనుమకొండ, ఫిబ్రవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ బంజారాహిల్స్ లోని సీఎం నివాసంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, కేఆర్ నాగరాజు గార్లతో కలిసి వరంగల్ అభివృద్ధికి రానున్న బడ్జెట్లో నిధులు కేటాయించాలని ఎంపీ డా. కడియం కావ్య సీఎం రేవంత్ రెడ్డి ని విజ్ఞప్తి చేశారు. గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా వరంగల్ నగర అభివృద్ధికి ఇచ్చిన హామీలు అండర్ గ్రౌండ్ డ్రైనేజి, ఏయిర్ పోర్ట్ అభివృద్ధి, ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం, టెక్స్ టైల్ పార్క్ అభివృద్ధితో పాటు ఐటి, పర్యాటక, పారిశ్రామిక అభివృద్ధి జరిగే విధంగా రానున్న బడ్జెట్ లో తగిన నిధులు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి ని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి వరంగల్ నగరాన్ని అన్ని రంగాలలో హైదరాబాద్ నగరానికి ధీటుగా అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. దానికి అనుగుణంగానే బడ్జెట్ కేటాయింపులు ఉంటాయని తెలిపారు. వరంగల్ నగరాన్ని రెండవ రాజధానిగా అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. దీంతో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బాలికలు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18(పీసీడబ్ల్యూ న్యూస్):** బాలికలకు చదువుతోనే సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదివినప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.కాశ్మీర్ గడ్డలోని ప్రభుత్వ ఎస్సీ కాలేజ్ గర్ల్స్ హాస్టల్ ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మంగళవారం రాత్రి సందర్శించారు. హాస్టల్ లోని మెస్, బాలికల వసతి గదులను, ఆర్వో వాటర్ ప్లాంటు పరిశీలించారు. హాస్టల్ లో కామన్ మెనూ ప్రకారం పోషకాహారం ఇస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్, మెస్, స్టడీ, ఫుడ్ కమిటీ లపై వాకబు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున విద్యార్థులకు అన్ని హాస్టళ్లలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, కామన్ డైట్ మెనూ ద్వారా సమతుల పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఈ సౌకర్యాలన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.హాస్టల్ లో విద్యార్థులకు ఇచ్చిన స్వేచ్ఛ ను సద్వినియోగం చేసుకోనీ జీవితంలో రానించాలని, ఇతర విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలి అని సూచించారు ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమయ్యే కెరియర్ ఆప్షన్ చాట్ ను విద్యార్థులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. కెరియర్ చాట్ ద్వారా విద్యార్థులకు ఉన్న ఉపాధి అవకాశాల గురించి వివరించారు. ఈ సందర్శనలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డిఓ మహేశ్వర్, ఎస్సీ వెల్ఫేర్ ఈడి నాగార్జున, జిల్లా బిసి సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, హాస్టల్ ప్రత్యేక అధికారి రాంబాబు, వార్డెన్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

# గాన స్వరాభిషేకం వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**జగిత్యాల,ఫిబ్రవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** పట్టణంలోని వాణి నగర్ లోని జవ్వాజి పుల్లయ్య గారి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం --ధర్మశాల"లో ఈ నెల 26న డా. నక్క రాజు నిర్వహించనున్న 24 గంటల గాన స్వరాభిషేకం వాల్ పోస్టర్ ను ఆధ్యాత్మిక ప్రముఖులు సోమవారం ఆవిష్కరించారు. గత 13 వసంతాలుగా నక్క రాజు నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక గాన స్వరాభిషేకం నిర్వహిస్తున్నారు.





## ఎమ్మెల్సీ ఎన్నికల్లో, ఆలోచించి ఓటు వేద్దాం

### - ప్రైవేట్ అధ్యాపక ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు విజయ్ కుమార్ నారమళ్ళ..

**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్ మరియు అదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలు, ఫిబ్రవరిలో జరుగనున్నాయి... ఎన్నడూ లేని విధంగా కోటీశ్వరులు ఈ ఎన్నికల్లో పోటీ పడుతున్నారు, ఇప్పటివరకు పట్టభద్రులు, ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలకు సంబంధించిన, ప్రైవేట్ ఆధ్యాపక ఉపాధ్యాయులు, తమ మద్దతును ఎవరికి తెలపలేదు, కొన్ని గురువుల సంఘాలు, ఎన్నడూ ఎప్పుడు కనిపించని ఈ సంఘాలు, ఇప్పుడు ఎలక్షన్ల కోసం విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్టుగా, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసుకుంటున్నారు, ఈ పట్టభద్రుల్లో మహిళా పట్టభద్రులు ఎక్కువగా ఉండడం వలన, వారి ఓట్లే కీలకమని గురుదక్షిణ వర్కింగ్ ప్రెసిడెంట్ మద్ది పద్మ పేర్కొన్నారు, ముఖ్యంగా కరీంనగర్,పెద్దపల్లి మరియు మంచిర్యాల జిల్లాలలో ప్రైవేట్ గురువుల సమస్యలపై ఎక్కువ పోరాటాలు చేసింది, ప్రైవేట్ అధ్యాపక ఉపాధ్యాయుల సంఘం (PTLA) గురుదక్షిణ. అని విజయ్ అన్నారు, గతంలో మంచిర్యాల, గోదావరిఖని ,పెద్దపెల్లి, చెన్నూరు, బెల్లంపల్లి మరియు మంథని నియోజకవర్గంలోనీ అసెంబ్లీ ఎన్నికల్లో కీలకపాత్ర పోషించినటువంటి, గురుదక్షిణ,-PTLA, ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా, త్వరలో మీడియా ద్వారా తమ మద్దతు ఎవరికన్నది చెబుదామని విజయ్ కుమార్ నారమల్ల ఒక ప్రకటనలో తెలియజేశారు.

## షాద్ నగర్‌లో గోల్డ్ స్కీం, చిట్టీల పేరుతో ఘరానా మోసం..

- సుమారు కోటి రూపాయల టోకార..
- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితులు..
- కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు..
- నిందితుడి వద్ద గోల్డ్ స్కీం బుక్స్ సెల్ ఫోన్ స్వాధీనం..
- నిందితుడి అరెస్టు రిమాండ్..

**షాద్ నగర్,ఫిబ్రవరి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** గోల్డ్ స్కీమ్ మరియు చిట్టీల వ్యాపారంతో ఘరానా మోసానికి పాల్పడిన వ్యక్తి ని షాద్ నగర్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం షాద్ నగర్ పట్టణంలోని పరిగి రోడ్డులో గల అంకిత్ జువెలరీ యజమాని అవుసుల నరేష్ అనే వ్యక్తి లక్ష్మీనరసింహ గోల్డ్ షాప్ మరియు చిట్టీల వ్యాపారం నిర్వహిస్తుండేవాడు. తనకు తెలిసిన కొంతమంది వ్యక్తుల బంగారం షాప్ లను చూపించి గోల్డ్ స్కీమ్ మరియు చిట్టీల పేరుతో జనాలకు మాయ మాటలు చెప్పి నమ్మించి నెలకు ?1000 చొప్పున 20 నెలలు కట్టాలని అలాగే బంగారం వస్తువులు తయారు చేస్తానని ముందుగానే 8 తులాల బంగారానికి గాను డబ్బులు తీసుకునేవాడు. ఇలా గోల్డ్ స్కీమ్ చిట్యాల వ్యాపారంతో వచ్చిన డబ్బు మొత్తాని దండుకొని తిరిగి ఇవ్వద్దని భావించి సుమారుగా కోటి రూపాయలతో పరారయ్యాడు. దీంతో తేదీ :02- 09.2024 కావలి ప్రభాకర్ అనే వ్యక్తి షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. టెక్నికల్ ఎవిడెన్స్ ఆధారంగా ఈ నెల 17 - 02- 2025 నాడు కేసును ఛేదించి నిందితుడు అవుసుల నరేష్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. శంషాబాద్ డిసిపి రాజేష్ అడిషనల్ డీసీపీ రామ్ కుమార్ షాద్నగర్ ఏసిపి సిహెచ్ రంగస్వామి పర్యవేక్షణలో సీఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కేసును విచారణ అధికారి వెంకటేశ్వర్లు డిఐ క్రైమ్ డిఎస్ఐ శివారెడ్డి మరియు క్రైమ్ టీం మోహన్ కరుణాకర్ జాకీర్ రాజు మరియు రఫీ కేసును చేదించడంలో కీలక పాత్ర పోషించారు వారికి తగిన రివార్డులు అందించి అభినందించడం జరిగింది.



## ఇంపాక్ట్ ఇంటర్ నేషనల్ ఐసీఐ లక్ష్యం క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా

- ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు..



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలకేంద్రంలో నిబాలికల ఉన్నతపాఠశాల లో ఐసీఐ(ఇంపాక్ట్ ఇంటర్నేషనల్) లక్ష్యం క్లబ్ కరీంనగర్ ప్రెసిడెంట్ అంజయ్య దాసరి, (జర్నలిస్ట్, %హీూ% సోషియాలజి) వారి ఆధ్వర్యంలో బుధవారం మానకొండూరు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించడం జరిగింది.ఈ ప్రోగ్రాంకు ముఖ్య అతిథిగా మానకొండూరు తహసీల్దార్ రాజేశ్వరి,ఇంపాక్ట్ ఇంటర్ నేషనల్ రీజినల్ ప్రెసిడెంట్ కుతాడీ తిరుపతి హాజరై విద్యార్థులు తమకు ఉన్న సమయాన్ని ఒక ప్రణాళిక తో సరిగా వినియోగించుకొంటే ఎన్నో అద్భుతాలు సృష్టించవచ్చు అన్నారు. మనిషి జీవితం లో విద్యార్థి దశ అనేది ఎంతో విలువైనది అని జీవితాన్ని మనకు నచ్చినట్టు మలుచుకునే అవకాశం విద్యార్థి దశ లోనే ఉంటుందని ఇంత గొప్ప అవకాశాన్ని సరైన క్రమంలో వినియోగించుకొని జీవితం లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి అన్నారు.తహసీల్దార్ మాట్లాడారు విద్యార్థులరా మీరు చాల అదృష్టవంతులు నేను కూడ ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని అన్నారు.ఐసీఐ లక్ష్యం క్లబ్ ప్రెసిడెంట్ అంజయ్య దాసరి. ఆధ్వర్యంలో ఇంపాక్ట్ మోటివేషన్ క్లాసులు కేవలం ప్రభుత్వ పాఠశాల %డ% కళాశాలల్లో వారు ఉచితంగా మీకు క్లాసులు చెప్పడం మీ అదృష్టం అన్నారు. సమాజసేవలో వారు పేద విద్యార్థుల పట్ల స్కిల్ డేవలఫ్ %డ%ఎగ్జామ్ ఫియర్, మానవ విలువలు, తల్లితండ్రులు, గురువులు, షోషల్ మీడియాలో వచ్చు లాభాలు, నష్టాలు, ఫ్రెండ్స్ ఎలాంటి వారితో వుండాలి, ఇంకేన్నో విధాలుగా విద్యార్థులకు చాల చక్కగా చెప్పారన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, టీచర్లను ఎంతో అభినంచారు. ఇలాంటి ఇంపాక్ట్ మోటివేషన్ క్లాసులు విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇంటర్ నేషనల్ సర్టిఫైడ్ స్పీకర్స్ , ట్రైనర్స్ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ కే.తిరుపతి, కానిస్టేబుల్, ప్రశాంత్ డీ, కళ్యాణి, దాసరి,( లాసెట్ జర్నలిస్ట్ ),మానకొండూరు బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు,మండల ఆర్ ఐ సతీష్ కుమార్, రికార్డ్ అసిస్టెంట్ బాబు దేవ్, అంబెద్కర్ ప్రెసిడెంట్ ఇస్కుల్ల ఆంజి.టీచర్లు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలి: రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి



**జగిత్యాల,ఫిబ్రవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ కార్యక్రమాల అమలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్ ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.మంగళవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ప్రభుత్వ కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జగిత్యాల జిల్లా కలెక్టర్ %దీ%.సత్య ప్రసాద్ కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు. త్రాగు నీటి సరఫరా, రబీ పంటలకు సాగు నీరు , డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరా, రేషన్ కార్డుల దరఖాస్తుల ధ్రువీకరణ, రైతు భరోసా పథకాల అమలు పై ముఖ్య కార్యదర్శి సుదీర్ఘంగా చర్చించి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. 17 వేల మెగా వాట్ల పీక్ డిమాండ్ వచ్చిన సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు జరిగాయని సీఎస్ తెలిపారు. వ్యవసాయం, గృహాలు, పరిశ్రమలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగాలని, అవసరమైన మేర విద్యుత్తు అందుబాటులో ఉన్నందున ఎక్కడ ఎటువంటి లోటు రావడానికి వీలు లేదని సిఎస్ పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని సి.ఎస్ కలెక్టర్లకు సూచించారు. ఫీడర్ల వద్ద సమస్యతో గత సంవత్సరం కొన్ని ఇబ్బందులు ఎదుర య్యాయని,ఈ సంవత్సరం ఆ పరిస్థితి రాకుండా చూసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ, పట్టణాలలో అమృత్ క్రింద చేపట్టిన త్రాగు నీటి స్కీం, ఇతర త్రాగు నీటి స్కీంలకు, ఆసుపత్రులకు, వ్యవసాయ ఫీడర్లకు నిరంతరాయ సరఫరా ఉండే విధంగా ప్రత్యేకంగా పరిరక్షించాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు తమ పరిధిలోని సబ్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేస్తూ, అక్కడ పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలని సి ఎస్ అన్నారు. ప్రజా పాలన గ్రామ సభలలో కొన్ని సర్వే నెంబర్ లలో కొంత మేర సాగు భూమి వ్యవసాయేతర భూమి గా నమోదైందని తమ దృష్టికి తీసుకుని వచ్చారని, నేడు వాటిని సరి చేసే అవకాశం రైతు భరోసా పోర్టల్ లో అందించామని అన్నారు. రైతు భరోసా పోర్టర్ లో మిగిలిన వ్యవసాయ భూముల నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్లు 5 రోజులలో పూర్తి చేయాలని అన్నారు. రైతు భరోసా పై ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఆ మండల వ్యవసాయ అధికారి వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని, రైతుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిఎస్ పేర్కొన్నారు. యాసంగి పంటకు అవసరమైన ఎరువులు సంపూర్ణంగా అందుబాటులో ఉన్నాయని, జిల్లాలలో ప్రతి మండలంలో అవసరమైన ఎరువుల స్టాక్ ఉండే విధంగా కలెక్టర్ పర్యవేక్షించాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా అవసరం ఉంటే వెంటనే సంప్రదించాలని, ఎక్కడైనా ప్యాక్ (పి.ఎ.సి.ఎస్) దగ్గర స్టాక్ లేకపోతే వెంటనే స్టాక్ అందించేలా చూడాలని అన్నారు. చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం సాగు నీరు రైతులకు అందాలని, ప్రతి నీటి చుక్కను వినియోగించుకోవాలని అన్నారు. ఎస్సారెస్పీ సాగు నీరు అందే కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్ సూర్యాపేట, మహబూబాద్ జిల్లాలలో కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి రాబోయే మూడు వారాలపాటు అప్రమత్తంగా ఉంటూ పంటలు కాపాడేందుకు కృషి చేయాలని అన్నారు. రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు ఎట్టి పరిస్థితుల్లో రావద్దని అన్నారు. మిషన్ భగీరథ గ్రిడ్ నీటి సరఫరా కోసం సోర్స్ వద్ద అవసరమైన నీటి నిల్వలు ఉండేలా నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ ఇబ్బందులు ఉన్న గ్రామాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. గతంలో ఉన్న నీటి సరఫరా స్కీములు, పంప్ సెట్ ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని, అవసరమైతే ప్రైవేట్ బోర్లను అద్దెకు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు మరొకసారి మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని సిఎస్ తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మిగిలిన జిల్లాలో కొత్త కార్డుల జారీ చేయాలని అన్నారు. రేషన్ కార్డులో స్క్రూటినీ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందేలా చూడాలని సిఎస్ తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలలో తనిఖీలలో ఎదురయ్యే అనుభవాల పై నివేదిక అందించాలని సి ఎస్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ నుండి అదనపు కలెక్టర్ బి ఎస్ లత, డిఆర్డిఓ, రఘు వరుణ్ ఇన్చార్జి డిపిఒ మధన్ మోహన్ సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ఒలంపియాడ్లో సత్తా చాటిన 'డఫోడిల్స్' విద్యార్థులు

- పాఠశాల స్థాయి నుంచే ఒలంపియాడ్ విద్యపై దృష్టి పెట్టాలి
- డఫోడిల్స్ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్



**నర్సంపేట, ఫిబ్రవరి 18(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రస్తుత పోటీ ప్రపంచంలో జాతీయ స్థాయిలో ఇంజినీరింగ్, మెడికల్ సీటు సాధించడం కష్టతరంగా మారింది. పాఠశాల స్థాయి నుంచే ఉత్తమ ఒలంపియాడ్ విద్య పై దృష్టి పెడితే నేటి కాలంలో సీటు సాధించడం సులభమవుతుందని డఫోడిల్స్ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ అన్నారు.నర్సంపేట పట్టణానికి చెందిన డఫోడిల్స్ సి.బి.యస్.సి పాఠశాల విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒలంపియాడ్ పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర, జిల్లా స్థాయిలో సత్తా చాటిన సందర్బంగా విద్యార్థులుకు ప్రత్యేక అభినందన కార్యక్రమం నిర్వహించి ఈ సందర్బంగా పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ మాట్లాడుతూ విద్యార్థులు రాబోయే పరీక్షల్లో కూడా కష్టపడి చదివి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.ముఖ్యంగా పాఠశాలలో చెప్పిన పాఠాలే కుకుండా, తల్లిదండ్రులు తమ పిల్లలను ఇంటి వద్ద కూడా నిరంతరం చదువుపై దృష్టి సారించేలా చూడాలని ముఖ్యంగా ఇలాంటి పోటీ పరీక్షలు విద్యార్థుల్లోని దాగి ఉన్న సృజానాత్మకతను వెలికి తీసేందుకు ఎంతగానో ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. తమ పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థిని తమ ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షిస్తూనే ఉంటారని, వారి అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారని తెలిపారు. విద్యార్థులకు సిలబస్‌లో ఉన్న పాఠాలే కాకుండా, ప్రత్యేక పాఠ్యాంశాలను కూడా జోడించి బోధిస్తున్నామని అన్నారు.అనంతరం పాఠశాల యాజమాన్యనికి విద్యార్థులను ప్రముఖులా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ప్రధానోపాద్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,శశికల,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి, అనూష ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## పోలంపల్లిలో సహకార సంఘంలో యూరియా బస్తాల కొరత

- బారులు తీరిన రైతులు
- రైతులకు కావలసిన యూరియా అందించాలి లేకుంటే పోరాటానికి సిద్ధం
- సిపిఐ తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18(పీసీడబ్ల్యూ న్యూస్):** పోలంపల్లిలో సహకార సంఘం లో యూరియా బస్తాల కొరత వల్ల బారులు తీరిన రైతులు,ఉన్నవి 200 బస్తాలు కావలసినవి 2500 బస్తాలు రైతులకు న్యాయం చేయలేని పాలకవర్గాలకు ఆరు నెలల పొడిగింపు అవసరమా తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో ఉన్నటువంటి గట్టు దుద్దెనపల్లి సహకార సంఘం యొక్క బ్రాంచి ద్వారా రైతులకు సరిపడ యూరియా బస్తాలు వరి నాట్లకు ముందు విత్తనాలను సరఫరా చేస్తుంటారు ఇప్పుడు ఈ బ్రాంచ్ ద్వారా యూరియా బస్తాలను రైతులకు ఇవ్వడంలో దుద్దెనపల్లి సొసైటీ పూర్తిగా వెనుకబాటుతనంకు లోను అయింది రైతులకు ఏ మేరకు బస్తాలు అవసరం ఉంటాయో కనీసం తెలుసుకోలేక రైతులకు సరిపడ దిగుమతులు చేసుకోలేక నాన ఇబ్బందులకు గురి చేస్తున్నారు మల్లాపూర్ పోలంపల్లి నర్సింగాపూర్ చింతగుట్ట దుద్దునపల్లి గ్రామాల రైతులు ఈ సహకార సంఘాన్ని నమ్ముకొని ఫర్టిలైజర్స్ కొనుగోలు చేస్తుంటారు కానీ ఈ సహకార సంఘం పాలకవర్గం రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేక పోతుంది వీరికి ఇంకా ఆరు నెలల పొడిగింపు అవసరమా అని రైతులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు ఇదే అదునుగా భావించి ప్రైవేటు ఫర్టిలైజర్ షాప్ వాళ్ళు 270 రూపాయలు ఉన్న యూరియా బస్తా 350 దాకా రైతులకు అమ్ముకుంటున్నారు దీని ద్వారా రైతులు నష్టపోవాల్సి వస్తుంది. దీనిని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గుర్తించి రైతులకు సరిపడా ఫర్టిలైజర్స్ ను సరఫరా చేయాలని అలాగే మార్క్ఫెడ్ ద్వారా వస్తున్నటువంటి ఫర్టిలైజర్స్ ప్రైవేట్ సంస్థలకు పోకుండా నేరుగా సహకార సంఘాలకు అందే విధంగా ప్రత్యేకమైనటువంటి విజిలెన్స్ విభాగాన్ని ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పోరాటాలకు సిద్దమని తిరుపతి అన్నారు.

## శ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



**జగిత్యాల,ఫిబ్రవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా కేంద్రంలో బంజారా భవన్ వద్ద శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి (భోగ్ భండార్) ఉత్సవాల్లో పాల్గొన్న జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతు. దురాచారాలను అశాస్త్రీయమైన అపోహలను నమ్ముతూ జీవిస్తున్న బంజారా జాతులను తన ఆలోచనలు ప్రసంగాలతో చైతన్యపరిచిన సేవాలాల్ మహారాజ్. సేవాలాల్ మహారాజ్ ఒక సంఘసంస్కర్త బంజారాల ఆరాధ్య దైవం ప్రకృతి ప్రేమికుడు ఆధ్యాత్మిక గురువు బంజారాల సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షణకు కృషి చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో బంజారాలకు పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ఏర్పాటుకు 1 కోటి 10 లక్షల నిధులు కేటాయించగా, స్థలం మంజూరు చేయగా స్థల సమస్య ఉందని,వచ్చే మార్చి లో మరొక స్థలం కేటాయించడం గురించి జిల్లా కలెక్టర్ కి, అధికారులకు విన్నవించడం జరిగింది అని అన్నారు. ప్రతి ఏడాది సేవాలాల్ జయంతి కి 10 లక్షల నిధులు కేటాయించాలని కోరడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ లైబ్రరీ డైరెక్టర్ చేట్పల్లి సుధాకర్, దశరత్ నాయక్, భూక్యా నరేందర్,అజ్మీరా సంతోష్ నాయక్ ,అరుణ్,ప్రభాకర్,నందు నాయక్, ధర్మాజీపేట్ చిరంజీవి, రాజు నాయక్,బంజారా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి హాస్టల్‌లో అన్ని సౌకర్యాలు ఉండేలా చర్యలు

**• భీమదేవరపల్లి మండలం వంగరలోని తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలికల పాఠశాలలో హాస్టల్ నిద్ర చేసిన కలెక్టర్**

**• హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**





**హనుమకొండ, ఫిబ్రవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రతి హాస్టల్ లో నిబంధనలో మేరకు అన్ని సౌకర్యాలు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలోని డాక్టర్ పివి రంగారావు తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల కళాశాలను హాస్టల్ నిద్ర కార్యక్రమంలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కళాశాలలోని విద్యార్థినుల తరగతి గదులు, డార్మెట్రీ, వంట గదులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థినులకు వండిన భోజనాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాల, కళాశాలలో ఎంత మంది విద్యార్థినులు ఉన్నారని ప్రిన్సిపల్ ఆఫ్రిన్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులను విజ్ఞాన యాత్రలకు తీసుకెళు_న్నారా అని అడిగారు. పీఎం శ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాలల కింద మంజూరైన పాఠశాలలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పీఎం శ్రీ పథకం కింద విద్యార్థినులకు, పాఠశాలలో సమకూరిన సదుపాయాల వివరాలను, ఏవైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లోని గ్రంథాలయాన్ని పరిశీలించి విద్యార్థినులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల కళాశాలలో 550 మంది విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. గురుకుల పాఠశాల కళాశాలలోని వసతులను పరిశీలించినట్లు చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల కళాశాలలో రూ. 24 లక్షలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను పరిశీలించినట్లు తెలిపారు. పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను పది రోజులలో పూర్తి చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. హాస్టల్ లో మెష్ డోర్ల ఏర్పాటుకు ఆర్డర్ ఇవ్వగా త్వరలోనే వాటిని అమర్చనున్నట్లు చెప్పారు. కాంపౌండ్ వాల్, టాయిలెట్స్ మరమ్మతు పనులు పూర్తికానున్నాయని అన్నారు. కొత్తగా అమలులోకి వచ్చిన డైట్ ప్రకారం హాస్టల్ విద్యార్థినులకు అందించే భోజన పట్టికను పాఠశాలలో డిస్ప్లే చేయడం జరిగిందన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా లేదా అని పరిశీలించినట్లు తెలిపారు. రానున్న పదో తరగతి విద్యార్థినిలకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారా అని వివరాలను అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. ఉదయం హాస్టల్లోని పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి అవసరాలను అడిగి తెలుసుకోనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో 109 గురుకుల పాఠశాలలు ఉన్నాయని, వాటి పర్యవేక్షణకు జిల్లాస్థాయి అధికారులను నియమించినట్లు తెలిపారు. రెండు మూడు గురుకుల పాఠశాలలకు ఒక జిల్లా స్థాయి అధికారిని పర్యవేక్షణకు నియమించినట్లు చెప్పారు. రెగ్యులర్ గా జిల్లా స్థాయి అధికారులు హాస్టల్స్ ను సందర్శించి భోజనం చేయడంతో పాటు అక్కడి పరిస్థితులను తమ దృష్టికి తీసుకువస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెల చివరి వారం జిల్లాస్థాయి కమిటీ సమావేశమవుతున్నట్లు చెప్పారు. అధికారులు హాస్టల్స్ ను సందర్శించి అక్కడి సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తుండగా వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ పాఠశాల పీఎం శ్రీ పథకం కింద ఎంపికైందని, ఈ పథకం కింద మంజూరైన నిధులతో అదనపు అభివృద్ధి పనులను చేపట్టాలని ఆదేశించినట్లు చెప్పారు. పీఎం శ్రీ పథకం కింద విద్యార్థుల సంఖ్యను బట్టి నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. పీఎం శ్రీ పథకం జిల్లాలో ఎంపికైన 19 పాఠశాలలకు రూ. 2 కోట్ల 20 లక్షలు మంజూరయ్యాయని, ఇందులో రూ. 1 కోటి 50 లక్షలు పాఠశాలల్లో వివిధ వసతులు కల్పనకు నిధులు ఖర్చు చేసినట్లు తెలిపారు. మిగతా అభివృద్ధి వసతుల కల్పనకు మిగతా నిధులను వెచ్చించనున్నట్లు తెలిపారు. ప్రతి నెల ఐదు వరకు హాస్టల్స్ ను సందర్శిస్తున్నట్లు తెలిపారు. రెగ్యులర్ గా జడ్పీ ఇతర పాఠశాలలో కాకుండా ఐదు వరకు హాస్టల్స్ను సందర్శించి అక్కడి వసతులను తనిఖీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎక్కడైతే ఇన్ఫ్రాస్ట్రక్చర్ సమస్యలు ఉన్నాయో ఉన్న నిధులతో సమకూర్చుతున్నట్లు చెప్పారు. రెగ్యులర్ మెయింటెనెన్స్ తప్పనిసరిగా హాస్టల్స్ లో ఉండాలని నిర్దేశిస్తున్నట్లు తెలిపారు. మెనూ ప్రకారం భోజనం అందించే విధంగా, అదేవిధంగా శానిటేషన్, టాయిలెట్స్ నిర్వహణ బాగుండేలా చూసుకోవాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. అనంతరం హాస్టల్ ప్రిన్సిపల్, అధికారులతో సమావేశమై పాఠశాల కళాశాల గురించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ కు చెందిన విద్యార్థినులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. అనంతరం హాస్టల్లో విద్యార్థినులు, డీఈఓ, మహిళా ఉపాధ్యాయిను లతో రాత్రి బస చేశారు. ఈ సందర్భంగా డీఈవో వాసంతి, అడిషనల్ డిఆర్డివో శ్రీనివాసరావు, ఎంపీడీవో వీరేశం, ఎంఈవో సునీత రాణి, పంచాయతీరాజ్ ఏఈ వినయ్ రెడ్డి, పాఠశాల కళాశాల ఉపాధ్యాయులు అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలి





**• విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయంగా సరఫరా కొనసాగించాలి • రైతు భరోసా పై గ్రీవెన్స్ సెల్ ను జిల్లాలలో ఏర్పాటు చేయాలి • 5 రోజులలో అదనపు భూ వివరాల నమోదు పోర్టల్ లో పూర్తి చేయాలి • ప్రతి నీటి చుక్కను వినియోగించుకొని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి • వేసవిలో త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు రాకుండా చర్యలు • ఎన్నికల కోడ్ తర్వాత రేషన్ కార్డుల పంపిణీ కి సన్నద్ధం కావాలి • ప్రజలు పదే పదే రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు • ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్షించిన సిఎస్ • రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

**హనుమకొండ, ఫిబ్రవరి 18 (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ప్రభుత్వ కార్యక్రమాల పై రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య, వివిధ శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు. త్రాగు నీటి సరఫరా, రబీ పంటలకు సాగు నీరు , డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరా, రేషన్ కార్డుల దరఖాస్తుల ధ్రువీకరణ, రైతు భరోసా పథకాల అమలు పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సుదీర్ఘంగా చర్చించి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. విద్యుత్ పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ.. గత సంవత్సరం మార్చి నెలలో వచ్చిన అత్యధిక విద్యుత్ డిమాండ్ 15 వేల 623 మెగా వాట్లు ప్రస్తుతం ఫిబ్రవరి మాసంలోనే వస్తుందని అన్నారు. 17 వేల మెగా వాట్ల పీక్ డిమాండ్ వచ్చిన సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు జరిగాయని సీఎస్ తెలిపారు. వ్యవసాయం, గృహాలు, పరిశ్రమలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగాలని, అవసరమైన మేర విద్యుత్తు అందుబాటులో ఉన్నందున ఎక్కడ ఎటువంటి లోటు రావడానికి వీలు లేదని సిఎస్ పేర్కొన్నారు. సబ్ స్టేషన్ వారిగా అదనపు విద్యుత్ పంపిణీ తట్టుకునేలా నూతన విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ ల ఏర్పాటు పనులను ఫిబ్రవరి నెల వరకు పూర్తవుతున్నాయని సీఎస్ పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా అంశంలో స్థానికంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని, డిమాండ్ మేరకు విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని సి.ఎస్ కలెక్టర్లకు సూచించారు. ఫీడర్ల వద్ద సమస్యతో గత సంవత్సరం కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని, ఈ సంవత్సరం ఆ పరిస్థితి రాకుండా చూసుకోవాలని అన్నారు. విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తినట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1912 కి తెలియజేయాలన్నారు. మిషన్ భగీరథ, పట్టణాలలో అమృత్ క్రింద చేపట్టిన త్రాగు నీటి స్కీం, ఇతర త్రాగు నీటి స్కీంలకు, ఆసుపత్రులకు, వ్యవసాయ ఫీడర్లకు నిరంతరాయ సరఫరా ఉండే విధంగా ప్రత్యేకంగా పరిరక్షించాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు తమ పరిధిలోని సబ్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేస్తూ, అక్కడ పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలని సి ఎస్ అన్నారు. రైతు భరోసా పై సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.. వ్యవసాయ యోగ్యమైన భూమికి రైతు భరోసా పథకం అమలుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఇప్పటి వరకు 3 ఎకరాల వరకు రైతులకు ఎకరానికి రూ. 12 వేల రూపాయలు చొప్పున పెట్టుబడే సహాయం అందిందని, 63% పట్టాదారులు సహాయం పొందారని అన్నారు. ప్రజా పాలన గ్రామ సభలలో కొన్ని సర్వే నెంబర్ లలో కొంత మేర సాగు భూమి వ్యవసాయేతర భూమి గా నమోదైందని తమ దృష్టికి తీసుకుని వచ్చారని, నేడు వాటిని సరి చేసే అవకాశం రైతు భరోసా పోర్టల్ లో అందించామని అన్నారు. రైతు భరోసా పోర్టర్ లో మిగిలిన వ్యవసాయ భూముల నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్లు 5 రోజులలో పూర్తి చేయాలని అన్నారు. రైతు భరోసా పై ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఆ మండల వ్యవసాయ అధికారి వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని, రైతుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిఎస్ పేర్కొన్నారు. యాసంగి పంటకు అవసరమైన ఎరువులు సంపూర్ణంగా అందుబాటులో ఉన్నాయని, జిల్లాలలో ప్రతి మండలంలో అవసరమైన ఎరువుల స్టాక్ ఉండే విధంగా కలెక్టర్ పర్యవేక్షించాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా అవసరం ఉంటే వెంటనే సంప్రదించాలని, ఎక్కడైనా ప్యాక్ (పి.ఎ.సి.ఎస్) దగ్గర స్టాక్ లేకపోతే వెంటనే స్టాక్ అందించేలా చూడాలని అన్నారు. యాసంగి సాగు నీటి సరఫరా పై సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.. ఆన్, ఆఫ్ విధానంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం సాగు నీరు రైతులకు అందాలని, ప్రతి నీటి చుక్కను వినియోగించుకోవాలని అన్నారు. ఎస్సారెస్పీ సాగు నీరు అందే కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్ సూర్యాపేట, మహబూబాద్ జిల్లాలలో కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి రాబోయే మూడు వారాలపాటు అప్రమత్తంగా ఉంటూ పంటలు కాపాడేందుకు కృషి చేయాలని అన్నారు. వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా పై సిఎస్ శాంతి కుమారి సమీక్షిస్తూ, మిషన్ భగీరథ ద్వారా 25 వేల హాబిటేషన్స్ కు త్రాగు నీటి సరఫరా చేస్తున్నామని అన్నారు. రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు ఎట్టి పరిస్థితుల్లో రావద్దని అన్నారు. మిషన్ భగీరథ గ్రిడ్ నీటి సరఫరా కోసం సోర్స్ వద్ద అవసరమైన నీటి నిల్వలు ఉండేలా నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ ఇబ్బందులు ఉన్న గ్రామాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. గతంలో ఉన్న నీటి సరఫరా స్కీములు, పంప్ సెట్ ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని, అవసరమైతే ప్రైవేట్ బోర్లను అద్దెకు తీసుకొవాలని అన్నారు. జిల్లాలో నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. రేషన్ కార్డు వెరిఫికేషన్ పై సీఎస్ శాంతి కుమారి సమీక్షిస్తూ..ప్రజా పాలన అర్జీలు, గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులు అన్నింటిని పరిశీలించి రేషన్ కార్డులు జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు మరొకసారి మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని సిఎస్ తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ లేని ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ , మహబూబ్ నగర్ జిల్లాలలో నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మిగిలిన జిల్లాలో కొత్త కార్డుల జారీ చేయాలని అన్నారు. రేషన్ కార్డులో స్ట్రూకట్ ని ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందేలా చూడాలని సిఎస్ తెలిపారు. జిల్లాలలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలో సంక్షేమ హాస్టల్స్, కస్తూర్బా గాంధీ విద్యాలయాలను నిరంతరం తనిఖీ చేస్తూ అక్కడ విద్యార్థులకు అవసరమైన వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో తనిఖీలలో ఎదురయ్యే అనుభవాల పై నివేదిక అందించాలని సి ఎస్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ.. జిల్లాలో తాగునీటి సమస్య లేదని, సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా చేతిపంపులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని డివిజన్లకు ధర్మసాగర్ నుండి నీటి సరఫరాను చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 24 నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. డివిజన్లలో అదనంగా 21 నీటి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జూట మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది...

**• జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు, టీచర్స్ కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి.. • బిజెపి అభ్యర్థులు అంజిరెడ్డి , మల్క కొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి... • మోదీ ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధికి కట్టుబడి పని చేస్తుంది.. • బిజెపి పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి...**



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18(పీసీడబ్ల్యూ న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల్లో గెలవడానికి కోసం కాంగ్రెస్ జూట మాటలు చెప్పిందనీ, ఆచరణ సాధ్యం కానీ , అమలు చేయలేని హామీలు వాగ్దానాలతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని , అందుకే కాంగ్రెస్ ప్రభుత్వానికి జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని , బిజెపి పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్కకొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత వేసి గెలిపించాలని బిజెపి పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కోరారు. బిజెపి తాజా మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున స్థానిక బిజెపి ముఖ్య నేతలు మరియు గ్రాడ్యుయేట్స్ తో ఎమ్మెల్సీ ఎన్నిక నిర్వహణ సమావేశం జరిగింది. అనంతరం కరీంనగర్ ఎమ్మెల్సీ ఎన్నికల కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడారు. పట్టభద్రులను, ఉద్యోగ ఉపాధ్యాయులను మోసం చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టభద్రుల, టీచర్స్ ల సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. ముఖ్యంగా నిరుద్యోగులకు కాంగ్రెస్ హామీ నిరుద్యోగ భృతి రూపాయలు 4000 నేటికీ ఇవ్వలేని పరిస్థితిలో ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతుందని , ఒక్కో నిరుద్యోగికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూ. 56000 బాకీ పడిందన్నారు. పట్టభద్రులకు ఎలాంటి ఉపాధి చూపెట్టకుండా,నిరుద్యోగ భృతి కూడా ఇవ్వని కాంగ్రెస్ సర్కార్ పట్ల పట్టభద్రులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు. నిరుద్యోగ పట్టభద్రులను మోసం చేసిన కాంగ్రెస్ కు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. విద్యార్థుల, ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కొట్లాడింది కేవలం బిజెపి యే అన్నారు. అందుకే జరగబోయే ఎన్నికల్లో బిజెపి గ్రాడ్యుయేట్స్ , టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమురయ్యలను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రధానంగా టీచర్ ఏమ్మెల్సీ ఎన్నికల్లో రెండు పార్టీ లు ముందే ఓటమి చెందాయనీ, ఆ రెండు పార్టీలకు అభ్యర్థి కరవయ్యారనీ ఎద్దేవా చేశారు. బిజెపి మోదీ ప్రభుత్వ పాలనలో పదేళ్లు లో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతుందనీ, .అంతర్జాతీయ స్థాయి లో భారత్ ఖ్యాతి పెరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధుల తో నే రాష్ట్ర ప్రభుత్వం నడుస్తుందనీ, .కేంద్రం ఇచ్చే నిధులు రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం , దేశాభివృద్ధి కోసం బిజెపి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు.బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, మాజీ మేయర్ సునీల్ రావు, డి శంకర్ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారి రాజేంద్రప్రసాద్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాడ వెంకట్ రెడ్డి కటకం లోకేష్ పాదం శివరాజ్ మాజీ కార్పొరేటర్ పెద్దపల్లి జితేందర్

## మొదటి ప్రాదాన్యత ఓటు అంజి రెడ్డి కె వేయాలని విజ్ఞప్తి

**- సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** 27న జరగబోయే పట్టభద్రులఎమ్మెల్సి ఎన్నికల్లో భాగంగా జహీరాబాద్ పార్లమెంట్ మాజీ కన్వీనర్ రవికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా జుక్కల్ అసెంబ్లీ పరిధిలోనీ బిచ్కుంద మండల కేంద్రంలో పట్టభద్రులను కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు బిజెపి. అభ్యర్థి చిన్నమైలు అంజిరెడ్డి కి వేసి మద్దతు తెలపాలని కోరిన సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి.

